# TELUGU JYOTHI

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

A LITERARY MAGAZINE FROM THE TELUGU FINEARTS SOCIETY






PICNIC INFO: P.17
OTHER PROGRAMS : P.16
IMP. APPEAL : PPS 4 & 5


వందే లోకైక నుత మాతరం
పూర్ణ్ణ సుందర తర వినిర్మల
భువన భూషిత వాహినీ!
స్వర్ణ్ణరజిత వినూత్న మణిగణా
సంభృతాంచిత ఘనఖనీ!

WE SALUTE TO
LIBERTY, FREEDOM
AND JUSTICE AND TO
100 YEARS OF BIRTH
OF THE LADY OF
LIBERTY (1886-1986)

Non-Profit
Org.
Bulk Rate
US Postage


JULY 1986

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుతున్న సాహిత్య పత్రిక

సంపుటి:3 జూలై '86 సంచిక 7

## THE TELUGU FINE ARTS SOCIETY, Inc.

( A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION )

77 Hillcrest Avenue, Morristown, NJ 07960

తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1986-1988**

**President**
Dr. Rama K. Jonnada
(201)267-1764

**Vice President**
Mr. Ram Ammanamanchi
(718)565-7543

**Secretary**
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick NJ 08816
(201)821-4268

**Treasurer**
Ms. Nirmala Akkapeddi
(201)267-7424

**Committee Chairpersons**

**Cultural**
Mr. Chintalpati S. Sastri
(201)390-4037

**Educational**
Mr. Sankara Rao Polepalli
(201)445-3279

**Literary & Public Relations**
Dr. K. V. Rao
(718)886-4647

**Philanthrophic**
Ms. Mangala Gouri Manikonda
(201)297-7422

**Social**
Ms. Vijayalakshmi Chimmiri
(718)445-6098

*Editor*
Dr. Kidambi Raghunath
1 Woodlake Dr.
Piscataway, NJ 08854
(201)463-0876



We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.


"విశ్వశ్రేయో భూయాత్"
చిత్రకారుడు: శ్రీ మహేష్ పలాండి
ఆస్టోరియా, న్యూయార్క్.

## మా మాట

ఈ సంచిక నుండి ఉగాది కథల పోటీ బహుమతి కథలను ప్రచురిస్తాము. ఆంధ్రజ్యోతి యాజమాన్యానికి, ముఖ్యంగా శ్రీ పురాణం సుబ్రహ్మణ్య శర్మ గారికి మరొక్కసారి కృతజ్ఞతలను చెప్పుకొంటున్నాం. ఈ సారి నుండి కొన్ని కారణాల వల్ల, US postal Rules వల్ల ADDRESS CORRECTION REQUEST తీసివేస్తున్నాం. అంటే మీ ADDRESS మారితే మీరు తెలుపకపోతే మాకు తెలియదన్నమాట, THIRD CLASS POSTAGE కాబట్టి REDIRECT చేయరు. కనుక

PLEASE LET US KNOW YOUR CHANGE IN ADDRESS. OTHERWISE, IT WILL BE A LOSS TO YOU AND TO US.

PLEASE HELP US TO SERVE YOU BETTER.

4,5 వ పేజీలలో సభ్యత్వము గూర్చిన ముఖ్యమైన విషయమును చదవండి. వనవిహార కార్యక్రమమునకు అందరూ రావలసిందిగా కోరుతున్నాను. వివరములు 17వ పేజీలో.

సెలవు...

రామకృష్ణ జొన్నాద
(కే.వి)

## విషయసూచిక ........ INDEX :


1. మా మాట ........ 2
2. టిట్ ఫర్ టాట్ ... కథ ..... ఎండి. సౌజన్య ........ 3
3. TFAS NEWS & APPEAL ........ 4,5
4. వసంతోత్సవ సమీక్ష ........ 6
5. 20 QUESTIONS ..... KV RAO ........ 7
6. ముందడుగు ... గేయం ... కనకారావ్ పలాడి ........ 8
7. ముగ్గు ... శిరీష గొల్లి ........ 8
8. జ్ఞానం ... ఉగాది బహుమతి కథ ... పులిపాక శ్రీరామచంద్రమూర్తి 9,10,11
9. ఆశావాది ... స్కెచ్ .... సీయస్సీ మురళి ........ 12,13
10. ఎండాకాలమే .. వేసవి పాటలు ... సుబ్బలక్ష్మి ........ 14
11. ఆణిముత్యాలు .... PRECIOUS PEARLS .. VENKAT KANUMALLA ... 15
12. ANSWER FOR LAST MONTH QUESTION AND NEW QUESTION ... 16
13. వనవిహార కార్యక్రమము ........ 17
14. మన కార్యకలాపాలు - 2 పరిశీలన ... బిల్లపు సత్యనారాయణ ... 18
15. MATRIMONIAL ........ 19
16. ఎందుకురా .... గేయం .... మల్లాది రామచంద్రశాస్త్రి .... 19
17. ఏముక ... కథ ... గిడుగు స్నేహలత ........ 20,21
18. దుర్గాస్తవము ... తణుకు విశ్వనాథ భాగవతార్ ........ 21
19. లక్ష్య గీతి ... ఎం.పి. జానుకవి ........ 21
20. FOOD FOR THOUGHT .. VENKATA DIKSHITULU ANDAVOLU ... 22,23
21. సబ్బుబిళ్ళ .. గేయం .. జోరు జంగయ్య ........ 11
22. మాయ ... కథ .... బాలా శివరాం ........ 24,25
23. అమ్మ ... కథ ... పెనుగొండ లక్ష్మీనారాయణ ........ 26,27
24. పాలపొంగు .. కథ .. సెల్ఫ్ హెల్ప్ ........ 27
25. నిర్వచనాలు ... గేయం ... సీయస్సీ మురళి ........ 27
26. నయాగరా .. గేయం ... వేణుగోపాల్ ఈశ్వర ........ 28
27. ఫ్రీజ్ ... గల్పితం ... శంకరమంచి పార్థసారథి ........ 28
28. చిలక-గోపండు ... డి.వి.యస్. అచ్యుతవల్లి ........ 29
29. చివురించే కాలం ... వంశీ రామరాజు ........ 29
30. ANSWERS TO WORLD PUZZLE .. ANUPAMA KATTOJU .... 30
31. ANSWERS TO 20 QUESTIONS ........ 31


INDEX TO ADVERTISERS:


1. JEWELS INDIA ... 3; 2. Dama Venkiah ... 4; 3. Ram Kolluri ... 5; 4. Ali Appliances ... 6; 5. Murali Marikonda .. 7; 6. GOOD CARE NURSING .. 7; 7. T. Lakshmi Palace ... 8; 8. Neetha Corals ... 8; 9. Delhi Palace - 11; 10. N. Sethia ..... 15; 11. Bank of India .17; 12. BA securites .. 16; 13. Bank of India .... 17; 14. Dataguru .. 18; 15. Paul Rajan .. 18; 16. RK Video ... 18; 17. Radhika Nagubandi .. 19; 18. Forth Marketing ... 20; 19. Bank of Baroda ... 21; 22. India Bazaar .... 22; 23. Flushing carpet ... 23; 24. Shamiana Sweets .. 24; 25. Krishna Vempaty ... 24; 26. Kamala Enterprises ... 25; 27. Skyline ... 26; 28. Coral & Jade Novelty ... 27; 29. Thoga Viswam ... 28; 30 VRD Systems ... 28; 31. STATE BANK OF INDIA ... 29; 32. AIR INDIA .... 32.


PLEASE INFORM YOUR CHANGE IN ADDRESS.


**The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.**

## టిట్ ఫార్ టాట్

అన్ని వూళ్ళల్లోని బస్సుల్లో వున్నట్టే వాల్తేరు సిటీ బస్సుల్లోనూ 'పొగ త్రాగరాదు' బోర్డుంటుంది. అయితే అన్ని నిబంధనల్లాగే అదీ ఎవరూ పాటించరు.

పైగా ఆ నియమోల్లంఘన కావాలనే చేసినట్టు, కొందరు కుఱ్ఱకారు బస్సెక్కగానే సిగరెట్ ముట్టిస్తారు.

ఇక యూనివర్సిటీ వుమెన్ స్టూడెంట్స్ వున్నప్పుడు, ఇక ఆ అల్లరి మరీ ఘోరంగా వుంటుంది.

కండక్టరు, పాసింజర్లూ ఎవరూ పట్టించుకోరు, మనకెందుకొచ్చిందిలే, గొడవ అన్నట్టు!

ఒకరోజు ఓ సిటీ బస్సులో ఓ అమ్మాయి ఇంగ్లీషు నవల చదువుతూ సిటీబస్సుల్లో కూర్చునివుంది. ఆమె ఎదురు సీటులో ఓ రంగేళీ స్టూడెంట్ కూర్చుని, ఎనిమిది అంగుళాల కింగ్ సైజ్ స్పెషల్ సిగరెట్ ముట్టించి, రింగుమని తిరిగే పొగ మేఘాలు ఆ అమ్మాయి మీదకు వదులుతూ, ఏమి ఎరగనట్టు కూని రాగాలు తీస్తున్నాడు.

పాపం ఆ ఇంగ్లీష్ నవల చదివే అమ్మాయికి ఆ వాసన పడక తలనొప్పి అనిపించినా, ఆ విషయం పైకి చెప్పలేక నోరు నొక్కుకుంది. చెప్పినా లాభం వుండదు.

తన బాధ ఆ రంగేళీ స్టూడెంట్ అర్థంచేసుకుంటాడేమోనని, సిగరెట్ పారేస్తాడేమోనని ఆ అమ్మాయి చూసింది! కాని ప్రయోజనం లేక పోగా, చెయిన్‌స్మోకింగ్‌కి దిగాడు ఆ స్టూడెంట్! కాస్సేపటికి బస్సు నిండింది. బస్సు కదలబోతుండగా—

ఇంతలో పెద్ద చేపల తట్టతో ఒక అప్పలమ్మ ఎక్కింది. ఆమెను వెంటనే తన ప్రక్కన కూర్చోమని చోటిచ్చిన ఆ అమ్మాయి, "ఏదీ, మీరు అడ్డు చుట్టలెలా కాలుస్తారో చూడాలి ముట్టించు!" అంది.

'మాతల్లే... ఇంకా కోప్పడతావేమోనని ఆగాను' అన్నట్టు, ఆ అప్పలమ్మ విషయం తెలుసుకొని నాటు పొగాకు చుట్ట ముట్టించి, బొగ్గు యింజనులా పొగను, రంగేళీ రాజా ముఖాన ఊదసాగింది.

—ఎం.డి.సౌజన్య

*Please Patronize Our Advertisers — IFAY.*


# Jewels India Inc.,

**at SAM & RAJ**

37-08 74th Street, Jackson Heights, N.Y. 11372



*The Trendsetters in diamond & gold Jewellery*

# 24 KT. BANGLES

**CHAINS & KARA BARS & COINS**

# 22 KT. JEWELRY

**CORAL, JADE, PEARLS, ETC.**

Gold $20.00/oz. over the London Closing Rates

All merchandise sold will even be guaranteed & approved in India by

Jewels de paragon

BANGALORE-560 001.

In case of any problem, just tell us and we will make good your loss even after your return from India.

**We Trust & Respect Your Word**

**GOLD LINES**
(718) 507-1222
(718) 507-1523
**MAIL ORDERS ACCEPTED**

Tuesday Holiday

**Why Go Somewhere Else & Settle For Less?**

**BUY THE BEST**

WE ARE PROUD TO ANNOUNCE THAT OUR LIFE MEMBERSHIP has hit a century. We need all your help and support so that we can reach a double century soon.

82. Sannidhi Subba Rao, Roselle Pk. NJ.
83. Eswara Rao Anala, New Hyde Pk. NY.
84. Narayana Swami Madisetti, Forest Hills, NY.
85. Ravi Rao, Flushing, NY.
86. Rammohan Rao Palanki, Cottnsville, Md.
87. Murthy Vishnubhotla, Williston Pk. NY.
88. Sarma Ayyala, Kendall Pk. NJ.
89. Kumara V. Nibhanupudi, Oradell, NJ.
90. Krishna M. Vempati, Jamaica, NY.
91. Venkata S. Gorti, Katonah, NY.
92. Chandra S. Kuncham, New York, NY.
93. Appajosyula Satyanarayana, Jersey City, NJ.
94. Suribabu Ponamgi, Englewood Cliffs, NJ.
95. Seetharama Rao Poruri, Upland, CA.
96. D.N. Rao Mittinti, Rockaway, NJ.
97. Murali Chanduri, CA.
98. Subbarayudu Neppali, Paramus, NJ.
99. Saran Bommakanti, Ridgeland, MS.
100. P.V. Ramaniah Raja, Madras, India

పై యావజ్జీవ సభ్యులే గాక, ఎంతో మంది సభ్యులు ఇతోధికముగా చేయూతనిస్తూ మన సమితి అభివృద్ధికి తోడ్పడుతున్నారు. రెండున్నర సంవత్సరముల నుండి ఈ తెలుగుజ్యోతి అఖండంగా ప్రజ్వరిల్లుతున్నది. దీనికి చమురూ, వత్తి కూడా మీరే. — కృతజ్ఞతలతో తె.క.స.

AN APPEAL TO THE READERS OF 'TELUGU JYOTHI'

DEAR READER,
OUR TELUGU JYOTHI AND TFAS HAS COMPLETED 2½ YEARS OF UNINTERRUPTED AND EVENTFUL EXISTENCE. WITH THE HELP OF SELFLESS WORKERS AND WELL-WISHERS WE TRIED TO ESTABLISH HIGH STANDARDS OF JOURNALISM AND CREATIVE WRITING DEPICTING OUR CULTURE. WE HAVE INCLUDED ARTICLES TO CATER TO ALL SECTIONS OF OUR READERSHIP. TFAS CONTINUES TO ARRANGE EXCELLENT CULTURAL PROGRAMS. WE BELIEVE THAT THE TFAS AND TELUGU JYOTHI ARE VEHICLES FOR YOU TO DEVELOP YOUR TALENTS AND TO PROPAGATE OUR CULTURAL HERITAGE AMONGST FUTURE GENERATIONS.

We have been sending TELUGU JYOTHI to members and non-members for quite sometime. Due to increased costs of printing and mailing we can no longer afford to send the issues free. We would like you to become members of the society and participate actively. TFAS is a TAX-EXEMPT organization. Your contributions are tax-deductible. More membership gives the impetus to improve and increase the contents. THIS WILL BE THE LAST ISSUE YOU RECEIVE IF YOUR ADDRESS LABEL

(Contd on P.5)



**Dama Venkaiah**
**140-14 Laburnum Ave.**
**Flushing, NY 11355**
**718/762-7173**

Northwestern Mutual Life
The Quiet Company®

Satisfied with your IRA Return?
NML ONE FUND a mixture of Stocks, Bonds and Money Market portfolios earned 22.5% in 1985, 69.4% in 4 years.

When is your C.D. maturing next?

Instead of renewing at 7 to 10% Taxable Interest consider NML Single Premium Taxdeferred Annuity and earn over 10%. Invest 10,000 today and get over

| | | |
|---|---|---|
| 15300 | in 5 | years |
| 25400 | 10 | years |
| 42000 | 15 | years |
| 69100 | 20 | years |

1) Your money available to you anytime tax free
2) Bonus Life Insurance between 60,000 and 150,000.

xxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxx
I R A, KEOUGH, and Deffered Annuities
Deductable Business Expense policies
Personal Disability Income Insurance
Life Insurance paid up in 6 to 9 years
Corporate/Partnership Pension plans
Corporate/Partnership Buy-Sell plans
xxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxx

ON THE COVER HAS EITHER (X=EX-MEMBER) OR (C=Complimentary). YOU WILL CONTINUE TO RECEIVE THE ISSUES UNINTERRUPTEDLY IF YOU SEND IN YOUR CONTRIBUTIONS. WE SUGGEST A LIFE MEMBERSHIP SO THAT WE NEED NOT HAVE TO APPEAL TO YOU ONCE AGAIN. IF YOU HAVE ANY QUESTIONS OR SUGGESTIONS PLEASE DO NOT HESITATE TO CALL ANY OF THE TRUSTEES. WE PRAY FOR YOUR EXCUSE IF THERE ARE ANY ERRORS IN COMPILING THE LIST..THANKS..TFAS.

ప్రియమైన పాఠకులకు,

గత రెండున్నర సంవత్సరముల నుండి మన 'తెలుగు జ్యోతి' అందరికీ అనుకూలించే విధంగా వివిధమైన, వైవిధ్యమైన విషయములలో వెలువడుతున్నది. అలాగే తెలుగు కళాసమితి ఎన్నో సాంస్కృతిక కార్యక్రమములను ఏర్పాటు చేస్తున్నది. ఇంతవరకు సభ్యులకు, సభ్యేతరులకు ఉచితంగా జ్యోతిని పంపుతూ వచ్చాము. ధరలు, తపాలా ఖర్చులు ఎక్కువయిన కారణంగా ఇకమీదట ఉచితంగా జ్యోతిని పంపడానికి వీలుపడదు. ఈ పుస్తకము మీది చిరునామా మీద (X- మాజీ సభ్యుడు) లేక (C- గౌరవ సంపిణీ) అవి వున్న యెడల మీకు తెలుగు జ్యోతులు ఇకమీదట చేరవు. సభ్యత్వము స్వీకరించిన యెడల క్రమము తప్పకుండా పంపబడుతవి. యావజ్జీవ సభ్యత్వము తీసుకున్న ఇలాంటి మనవులకు ఆస్కారం వుండదు. సభ్యత్వము స్వీకరించవలసిందిగా కోరుతున్నాం. ఏవైనా ప్రశ్నలు, సలహాలు వున్న యెడల మమ్మల్ని సంప్రదించండి. ఈ జాబితాలో తప్పులు దొర్లిన యెడల క్షంతవ్యులము - సెలవు ....తె.క.స

**THE TELUGU FINE ARTS SOCIETY, Inc.**

( A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION )

77 Hillcrest Avenue, Morristown, NJ 07960

తెలుగు కళాసమితి

TELUGU FINE ARTS SOCIETY

MEMBERSHIP APPLICATION FORM

19__( NEW/RENEWAL)

MEMBER: MR/MRS DR/MS __________ LAST __________ FIRST

SPOUSE: MR/MRS DR/MS __________ LAST __________ FIRST

CHILDREN/ DATE OF BIRTH __________ __________

ADDRESS: __________ NO./STREET/APT.NO.

__________ CITY/STATE/ZIP CODE

PHONE: __________

OCCUPATION: __________ MEMBER'S __________ SPOUSE'S

I DO NOT HAVE ANY OBJECTION TO PUBLISH MY NAME/SPOUSE'S NAME/ CHILDREN'S NAMS/CHILDREN'S AGES/ADDRESS/PHONE No/MY OCCUPATION/ SPOUSE'S OCCUPATION IN YOUR ANNUAL MEMBERSHIP DIRECTORY.

(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

DATE__________ SIGNATURE__________

MEMBERSHIP: ( ) LIFE $100 ( ) FAMILY $18/YR.
( ) SINGLE $12/YR. ( ) STUDENT $6/YR.

CHILDREN ABOVE 18 YEARS AND WORKING SHOULD OBTAIN SEPARATE MEMBERSHIP.

PLEASE MAIL CHECKS WITH THE APPLICATION FORM TO, TFAS c/o Ms. Nirmala Akkapeddi, 40 Whitewood Drive, Morrisplains, NJ 07950. Phone: (201) 267-7424

Children of the members automatically becomes members of the TELUGU YOUTH ASSOCIATION.


INVESTING IN STOCKS, BONDS & TAX SHELTERS

# RAM KOLLURI

## CERTIFIED FINANCIAL PLANNER

**CAN HELP YOU TO CONSTRUCT AND MANAGE AN INVESTMENT PORTFOLIO TO SUIT YOUR FINANCIAL OBJECTIVES.**

PLEASE CALL (609) 683-4488

KOLLURI FINANCIAL CONSULTANTS, INC.
234 NASSAU STREET, PRINCETON, NJ 08542.

# వసంతోత్సవము - ఒక సమీక్ష

మన సమితి మొట్టమొదట సారిగా న్యూయార్కులో నిర్వహించిన ఈ వసంతోత్సవ కార్యక్రమము పసందుగా వుందని పలువురు ఆహూతులు అన్నారు. కార్యక్రమం కొంచెం పెద్దగా వుందని ఇంకొందరు అభిప్రాయం వెలిబుచ్చారు. మన యువజనులు తలపెట్టి నిర్వహించినది ఈ కార్యక్రమం. శ్రీ మహేష్ సలాది సూత్రధారుడుగా కర్తవ్యాన్ని చక్కగా నిర్వహించారు. శ్రీ రామకృష్ణ జొన్నాడ స్వాగతవచనాల అనంతరం మన సాంస్కృతిక ట్రస్టీ శ్రీ శాస్త్రిగారు కార్యక్రమాన్ని పరిచయం గావించారు. మోరిస్‌టౌన్ స్కూలు విద్యార్థులచే "బూరెలమూకుడు" నాటికలో పాల్గొన్న బాలబాలికలు చక్కగా తెలుగులో మాట్లాడి ప్రేక్షకుల నానందపరచారు. డా॥ ద్వారకానాథ్ వేణుగానం, మాస్టర్ జయదేవ్ మూర్తి అకార్డియన్, కుమారి కృష్ణమోహన్ వయొలిన్ల కార్యక్రమాన్ని రక్తికట్టించాయి. పెక్కు భారతీయ, పాశ్చాత్య వాయిద్య సందోహంలో (డా. కే.వి.ఆర్ చారి... ఆర్గన్, యస్.టి. చక్రధర్... గిటార్, ప్రకాష్ జమిడి ...కాంగోస్, ప్రశాంత్ కొప్పెర్ల... తబలా) కుమారిలు ఆరాధ అమ్మనమంచి, సుధ గార్ల, శ్రీమతి ప్రభ రఘునాథ్, శ్రీయుతులు రామ్మోహన్ అమ్మనమంచి, రామనాథన్, తంగిరాల లక్ష్మీనారాయణల పాటల కార్యక్రమం రసపుష్టి కలిగించింది. తదనంతరం డా. హరనాథ్ పాలిచెర్ల గారి "దుర్యోధన" ఏకపాత్రాభినయనం నయనానందకరంగా వుంది. ఆయన వాచికము, హావభావాలు చాలా బాగున్నాయి. ఆ తరువాత శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ రచించిన "భజంత్రీలు" నాటిక అద్భుతంగా వుంది. ఇందులో నటించిన ప్రొఫెసర్ ఉప్పుజోస్యుల సత్యనారాయణ, ప్రొ. ఉప్పుజోస్యుల శ్రీనివాసరావు, డా. కే.వి. ఆర్. చారి, శ్రీ తంగిరాల లక్ష్మీనారాయణ, శ్రీ రామ్మోహన్ అమ్మనమంచి మంచి నటులని నిరూపించారు. మొట్టమొదట సారిగా మన మధ్యన నటించి, దర్శకత్వం వహించిన శ్రీ సత్యనారాయణ గారు, శ్రీ శ్రీనివాసరావు గార్లు ముందు ముందు ఎన్నో నాటికలను ప్రదర్శించగలరని ఆశిద్దాం. మన మధ్యలో ఇంతటి కళాకారులున్నందుకు, ఉత్సాహంగా మన కార్యక్రమములలో పాల్గొంటున్నందుకు వారికి మన ప్రత్యేక కృతజ్ఞతలు.

ప్రసిద్ధ కళాకారుడు, చిత్రలేఖకుడు అయిన శ్రీ పద్మశ్రీ కృష్ణారెడ్డి గారు ముఖ్య అతిథిగా విచ్చేసి, కార్యక్రమమును తెలుగు కళా సమితి ఉద్దేశాలను కొనియాడారు. ఆఖరున శ్రీ. డా. పాలవరపు రాఘవరావు గారు వందనములందజేశారు. ఆపిదప షడ్రసోపేతమైన విందు జరిగింది. ఆ విందు, ఈ క్రింది సోదరీమణులు సరఫరా చేశారు. వీరందరికీ మన సమితి తరఫున కృతజ్ఞతలనందజేస్తున్నాము.

శ్రీమతులు:

1. నిర్మలా అక్కపెద్ది; 2. భారతీ బావరాజు; 3. గౌరి మాచికొండ; 4. సావిత్రి జొన్నాడ; 5. లక్ష్మి తంగిరాల; 6. రాజరాజేశ్వరి దామూరు; 7. జ్యోతిరావు; 8. విజయలక్ష్మి బిమ్మకి; 9. ఉమారావు; 10. అలమేలుమంగ శాస్త్రి; 11. సరస్వతి మోహన్; 12. శ్రీమతి అశ్వద్ధనారాయణ; 13. లావణ్య తెంబుర్ణి; 14. నిర్మల మల్లవరపు; 15. ప్రభ రఘునాథ్; 16. సులోచన అరిబెట్టి; 17. లక్ష్మి బందారు; 18. కృష్ణ దయానిధి; 19. జానకి శర్వరావు; 20. సరస్వతి బండ్లమూడి; 21. కామాక్షి పసుమర్తి.

ముందు ముందు మరికొన్ని కార్యక్రమములు నిర్వహించబడుతవి. తరువాతది సెప్టెంబరు 6వ తేదీన వినాయక చవితి కార్యక్రమము.

—కే.శ.

718-899-5959

OPEN SEVEN DAYS A WEEK

## ALI ENTERPRISES

## AUDIO VIDEO OUTLET, INC.

**73-08 37TH AVENUE, JACKSON HTS. NY 11372**

**TV'S, VCR'S, MAJOR APPLIANCES, ETC. (110-220 VOLTS)**

**RETAIL . WHOLESALE . EXPORT**

**MAIL ORDERS EXECUTED PROMPTLY**

BIGGEST EXPORTER OF 220 VOLTS APPLIANCES TO INDIA

SPECIAL DISCOUNTS FOR TFAS MEMBERS

K.V.Rao.



## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, every month 20 interesting questions will be asked and the answers elesewhere in this issue. Some questions are difficult, some are interesting and some are tricky. Now try to matck your wits with the compiler ! Readers are requested to contribute to this forum - Ed.

1. What is a pyrrhic victory ?
2. Is there any country in the world where all names are from Sanskrit ?
3. Which is (was0 the world's oldest newspaper ?
4. What is the animal that never drinks water ?
5. Name the two largest office spaces in the USA owned by the Federal Gov't.
6. Who is an 'ombudsman'?
7. Who had the biggest empire in the ancient world ?
8. Which is known to be the sweetest of all fruits ?
9. Which is known to be the sweetest of all leaves ?
10. Who is the oldest known climber of Mt Everest ?
11. Which is the first country that was 'mapped' from outer space ?
12. Where, when and who blasted the biggest atom bomb ?
13. Who has developed the most efficient waste disposal method ?
14. Where is the world's driest spot ?
15. What is a Turvy ?
16. Who wrote the longest lipogram ?
17. Where is the world's highest underground railway ?
18. Which stations are the highest and lowest in the New York subway system ?
19. Which is the largest tomb ever built ?
20. Which is the most populous state in USA ?

Answers on page no.31

Century 21

ANN CAIAZZO REALTY, INC.
623 Georges Road
North Brunswick, New Jersey 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422

REALTOR MLS

FOR YOUR EVERY REAL ESTATE NEED

- Buying a home
- Selling a home
- Commercial and Investment property
- Relocation assistance

**MURALI B. MANIKONDA**
Sales Associate

*Each Office is Independently Owned and Operated*

28

**WITH BEST COMPLIMENTS FROM**

*DR.PRASAD R.GUDAVALLI*

*AND*

GOOD CARE NURSING AGENCY

SUITE 1412,1 Hanson Pl,
BROOKLYN,N.Y.11243

(718) 622-4300

## ముందడుగు.

* నడుముందుకు నడుముందుకు
నడవాలోయ్ మునుముందుకు "నడు"

* కార్మిక సోదరులారా - నవభారత నేతలార
యువతీ యువకుల్లారా - నడవాలోయ్ మునుముందుకు "నడు"

* మత భేదము మరచిపోయి - మమతలెన్నొ పెంచుకొని
కులభేధము కూలద్రోసి - మార్గమేదో ఎంచుకొని
వర్గభేదమంతరించ - మన జీవితమే తరించ "నడు"

* పరిశ్రమల పురోగతికి - పట్టుదలతో కృషిచేయగ
చేయి చేయి కలిపి మీరు - చేదోడుగ మెలగాలోయ్
భుజం భుజం కలిపి మనం ప్రగతిబాట నడవాలోయ్ "నడు"

* మహాత్ముడు చెప్పినది మరువరాని మంచిమాట
త్యాగధనులు చూపినది కర్తవ్యపు పసిడిబాట
దేశమాత పిలుస్తోంది జాతి మిమ్ము చూస్తోంది "నడు"

* కన్యాకుమారి నుండి కాశ్మీరపు టంచువరకు
దిక్కులన్నీ ఏకకట్టిల్లు సముద్రాలె ఘోషించగ
ఐకమత్య నినాదమె - విశ్వమంత వినిపించగ "నడు"

* నీవు నేను - అతడు ఆమె - మనమంతా ఒకటేయని
ఒక మాటగా చాటాలోయ్ - ఒక బాటలో నడవాలోయ్
ముందు చూపు కావాలోయ్ - ముందడుగును వేయాలోయ్ "నడు"

* కనకారావ సలాది *
ఆకాశవాణి ; విశాఖపట్నం.



SIRISHA GOLTHI
Passaic, NJ


LAKSHMI PALACE
HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

WE CARRY:

* GROCERIES
* SAREES
* SMALL ELECTRICAL 110/220 VOLTS APPLIANCES
* JEWELERY & 24 KT. GOLD

VIDEO RENTALS IN HINDI, TAMIL, TELUGU, KANNADA, MALAYALAM, PUNJABI AND BENGALI MOVIES AT ATTRACTIVE RATES.
WE HAVE THE LATEST MOVIES.

STORE HOURS: WEEKDAYS 5-8 P.M. SAT. 12-6 P.M. SUN. 12-5 P.M
(201) 227-3564

CORALS, PEARLS , JADE , CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 718-779-2947
34-36 , 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

అక్షయ ఉగాది కథల పోటీలో (ఆంధ్రజ్యోతి, తెలుగు కళాసమితి సంయుక్తంగా నిర్వహించిన) బహుమతి పొందిన కథలలో ఒకటి. పోటీకి వచ్చిన కథలన్నీ వర్తమాన తెలుగు సంస్కృతికి ప్రతీకలు. ఈ కథలన్నింటినీ చదివి "తెలుగు జీవిత విధానం - నే జూసిన వైవిధ్యం" అనే శీర్షికలో మీ అభిప్రాయములను పంపండి. వాటిలో కొన్నింటిని "ఆంధ్రజ్యోతి"లో ప్రచురింపచేస్తాము. అన్నింటినీ తెలుగుజ్యోతిలో ప్రచురింపబడుతాయి. వ్రాసి పంపుతారుగా ........ కె.ర.

తెలుగుకళా సమితి (న్యూజెర్సీ) వారి 1986 మినీ కథల పోటీలో రు.250/-లు బహుమతి పొందిన కథ

# జ్ఞానం

## పులిపాక శ్రీరామచంద్రమూర్తి

"ఎందుకమ్మా వాళ్ళిద్దరూ తన్నుకుంటున్నారు?" అడిగింది ఆరేళ్ళ అహల్య. అప్పటికి సినిమా ప్రారంభమై పావుగంటైంది.

"తన్నుకోవడం కాదు......" తర్వాత ఏం చెప్పాలో తెలీక ఆపేసింది జయంతి కూతురివైపు చూస్తూ.

"మరేమిటి"?

"ఏం లేదు. నోరుమూసుకో. వెధవ ప్రశ్నలూ, నువ్వూనూ" అంది జయంతి విసుగ్గా. ఆ సీను త్వరగా అయిపోతే బాగుండుననుకుందామె. అయితే కేవలం ఆ సీన్ ఒక్కటీ ఎడ్యుకేటివ్‌గా చూపించి డిస్ట్రిబ్యూటరు మొదటి వారంలోనే డబ్బులు దండుకున్నాడని జయంతికి తెలీదు.

"ఎందుకమ్మా అబ్బాయి నవ్వుతున్నాడు? అమ్మాయి తప్పించుకుంటుంది?"

జయంతి మాట్లాడలేదు. అహల్య చెయ్యెత్తి తల్లి తల తనవైపుకు తిప్పుకుంది.

"అమ్మాయి జాకెట్టు చూడు... కాళ్ళుకూడా కనిపిస్తున్నాయి"

"మాట్లాడకుండా చూడలేవా?" కసిరింది జయంతి.

"తెలీకపోతే అడగాలని నువ్వే చెప్పావు కదా, మొన్న కోకోనట్ స్పెల్లింగు తప్పు చెప్పినప్పుడు?"

"అది వేరు, ఇది వేరు"

తెరమీద చేతుల్లో చేతులు, నీళ్ళ తొట్టిలోంచి ఒక చేప బైటపడ్డం, జింక మీదికి పులిదూకడం అన్నీ అయ్యాయి. విలన్ కొడుకు హీరో చెల్లిల్ని చూసి గర్వంగా, పెద్దగా నవ్వుతుండగా, ఆమె ఏడుస్తూ వెళ్ళి మేడమీంచి దూకి చనిపోయింది.

సీన్ మారింది. శ్మశానంలో హీరో ప్రతిజ్ఞ చేశాడు. తర్వాత విలన్ కొడుకు ఒక బార్లో కూర్చునుండగా హీరో అద్దంలోంచి దూకాడు. విలన్ కొడుకునీ, అతని మిత్రుల్నీ చితక్కొట్టాడు. తుపాకులున్నా అందరూ ముష్టి యుద్ధాలే చేశారు. తర్వాత విలన్ కొడుకు దొంగచాటుగా ఒక మోటారు సైకిల్‌మీద పారిపోయాడు. హీరో సెకండు కూడా ఆలోచించకుండా సైకిల్‌మీద వెంటపడ్డాడు. అడ్డదారిలో వెళ్ళి దారి కడ్డంగా(?) సైకిల్ ఆపి నవ్వాడు. "మృత్యువు నించి ఇవాళ విన్నెవరూ......"

"సైకిల్ ముందెళ్తుందా? మోటారు సైకిలా?" అడిగింది అహల్య.

"మోటారు సైకిలే"

"మరి సైకిలే ముందెళ్ళిందేవిటి?"

"సినిమాల్లో అలాగే చూపిస్తారు"

"నాన్నని మోటారుసైకిల్ అమ్మేసి, సైకిల్ కొనుక్కోమని చెబుదాం"

"నువ్విలా విసిగిస్తే ఇంకోసారి సినిమాకి తీసుకరాను"

"అయితే నేను నాన్నతో వెళ్తాన్లే" అంది అహల్య సింపుల్‌గా.

తెరమీద విలన్ కొడుకుని మోటారుసైకిల్‌కి కట్టి ఈడ్చుకెళ్తున్నాడు హీరో. అతని మోచేతులూ, మోకాళ్ళూ దుమ్ము కొట్టుకుపోతోంది. హీరో గారి హింస ఎక్కువకావడంతో అహల్య భయపడి కళ్ళు మూసుకుంది.

హీరో ఇంత ఘోరమైన హింస చేస్తున్నాడేవిటా అని సహృదయులైన ప్రేక్షకులు బాధపడిపోతారేమోనని, ఇంతకుముందు విలన్ కొడుకు హీరో చెల్లిల్ని రేప్ చేసిన సీను ముక్కలు ముక్కలుగా చూపించారు. అంటే అతనలా హీరో చెల్లిల్ని అమానుషంగా రేప్‌చేశాడు కాబట్టి హీరో ప్రతీకారం తీర్చుకుంటున్నాడే కాని, నిజానికి హీరో మనసు వెండి వెన్నెల, మంచుకొండేనని ఆ సినిమా దర్శకుడి సూపర్ సూక్తి.

"ఎందుకమ్మా అలా లాక్కెళుతున్నాడు?"

"వాడు తప్పు చేశాడు కదా అందుకని"

"ఏం తప్పు చేశాడు"

"అతని చెల్లిల్ని రేప్ చేశాడు కదా" అంది జయంతి.

అహల్య కళ్ళుమూసి, నోరంతా తెరిచి నవ్వింది.

"ఇందాక వాళ్ళిద్దరూ తన్నుకోలేదూ, అదేనా రేప్ అంటే"

"ఆ అదే" అంది జయంతి కోపంగా, ప్రేక్షకులందరికీ తెలిసిన రహస్యాన్ని కూతురికి తన నోటితో చెప్పాల్సివచ్చినందుకు.

"అది చేయడం తప్పా"

"చాలా తప్పు"

"మరి వీడు అతన్ని లాక్కెళ్ళడం తప్పుకాదా?"

"తప్పేం కాదు. అతనా పని చేశాడు కాబట్టి, ఇతనిలా లాక్కెళుతున్నాడు"

"మరి 'అహింస' పాఠంలో తప్పు చేసినవాళ్ళని..."

"ఈ చాక్లెట్ తింటూ సినిమా చూడు" అంది జయంతి. దీన్ని వస్తే సినిమాకి తీసుకురాకూడదనుకుంది.

హీరో పెట్టిన బాధలన్నీ భరించి విలన్ కొడుకు చనిపోయాడు. దాంతో విలన్ మండిపడ్డాడు. ఏదో ప్రతిజ్ఞ చేశాడు. అతని మొహంలో విలనీ లేదు, ముసలితనం లేదు. విలన్ అని చెప్పడానికి పెద్ద మీసాలు, గొంతు చించుకొనే డైలాగులు, ముసలివాడని చెప్పడానికి గడ్డం పెట్టారు. తెలుగు సినిమా విలన్లు ఏదో తప్పనిసరై దుర్మార్గప్పనులు చేస్తున్నట్టుంటారు.

తర్వాత విలన్ మనుషులు హీరో మీదికి వెళ్ళి ముందు అతన్ని కొట్టి, తర్వాత రివాల్వర్‌తో కాల్చారు. (రెండూ వెనకనించే) హీరోకి తలమీద, భుజంమీద మాత్రమే సుఖప్రదమైన దెబ్బలు తగిలాయి. అతనికి



బాండేజీ కూడా బహు అందంగానే కట్టారు. అతను ఒళ్ళు తెలీకుండా పడిపోతే హీరోయిన్ (విలన్ కూతురే నని చెప్పడం ఎందుకు?) బైటికి పరిగెత్తింది, డాక్టర్ దగ్గరికి కాదు...

"ఎందుకమ్మా ఆబ్బాయికి దెబ్బ తగిలితే దేవుడి ముందు పాట పాడుతుంది?" అడిగింది అహల్య. తెర మీద హీరోయిన్ బొట్టంతా చెరుపుకొని, పరమ భయం కరంగా గంటలుకొడుతూ, తనకి దేవుడిమీద నమ్మకం పోయిందని (హీరో న్యాయం కోసం నిలబడ్డాట్ట) బెదిరిస్తోంది.

"అతన్ని రక్షించమని దేవుణ్ణి అడుగుతోంది"

"మొన్న నాన్నకి జొరం వస్తే డాక్టరంకుల్‌ని పిలిచాం కదా!"

"పిలిస్తే?"

'అంకుల్ని పిలవకుండా నువ్వూ పాట పాడ కూడదూ?'

జయంతి కూతురివైపు సీరియస్‌గా చూడబోయి పెద్దగా నవ్వింది. తల్లి నవ్వు చూసి అహల్య సీటుదిగి హుషారుగా ఆమె వళ్ళోకి ఎక్కింది.

"పాట పాడితే జ్వరం తగ్గదు"

'మరి ఆమ్మాయి పాట పాడుతుంది"

"సినిమాలో అలాగే చూపిస్తారు"

పాట అయిపోయింది. హీరోకి జ్వరం తగ్గిపోయింది. వాళ్ళిద్దరి ప్రేమ ఒక వానపాటతో గట్టిపడిపోయింది. సినిమా కూడా మలుపు తిరిగింది.

ఒక ముసలమ్మని హీరో రోడ్డు దాటిస్తూ 'నా

మెదడు పొరలలో, నిద్రాణంగా
నిక్షిప్తమైన జ్ఞాపకాల లోయల్లో
ఒకమూల నీ ముడతలు
తేలిన మొహం

దోబూచులాడుతోంది' అంటాడు, "నిన్నెక్కడో చూశాను' అనడానికి బదులుగా.

"నేన్నీ అమ్మమ్మనే బాబూ' అంటుందావిడ. అతను ఆశ్చర్యంగా 'అమ్మమ్మా' అని గావుకేక పెడతాడు. 'నీ అరచేతిలో పుట్టుమచ్చ ఉండాలి బాబూ' అంటుందావిడ. 'ఉంది అమ్మమ్మా ఉంది' అంటాడు హీరో ఉద్విగ్నంగా.

"ఈ వేలి మీద నాకూ పుట్టుమచ్చ ఉంది" అంది అహల్య.

"అయితే ఏమిటి?"

"నేనెప్పుడైనా తప్పిపోతే...?"

"నోర్మూసుకొని సినిమా చూడు" అంది జయంతి కోపంగా.

తెరమీద అమ్మమ్మ, మనవడూ కన్నీళ్ళు కార్చారు. తర్వాత ఆవిడ 'ఇరవై యేళ్ళ క్రితం......" అని చెబుతుంది. అప్పుడు ముసలి విలన్ హీరో తండ్రిని హత్య చేశాట్ట. ఈ రహస్యాన్ని ఆమె గుండెల్లో దాచుకుందిట. దాంతో హీరో ఫైరయిపోయి విలన్‌ని చంపి తండ్రి ఆత్మకి......

అక్కడ విలన్ ముందు ఐదు సెంటీమీటర్ల బట్టలలో ఒకామె రతిక్రీడ భంగిమలతో డాన్స్ చేస్తూ ఉంటుంది.

"దీని కసలు బట్టలే లేవు" అంది అహల్య. 'యాపిల్' పుస్తకంలో మొదటిసారి బొమ్మలు చూస్తున్నట్టు ఆ డాన్సర్ వైపు విచిత్రంగా, ఆశ్చర్యంగా చూసింది అహల్య.

"మాట్లాడకుండా చూడు" అరిచింది జయంతి. అలా అరవకపోతే మళ్ళీ ఏదో ఒక ప్రశ్న అడుగుతుంది,




తను జవాబు చెప్పలేక ఇబ్బందిపడాలి.

"ఈ అమ్మాయి లాగా ఎవరూ బట్టలు వేసుకోరు. నువ్వెప్పుడైనా వేసుకున్నావా?"

"ఛీ...ఛీ"

"మరి అమ్మాయి డ్రాయరు... డ్రాయరేసుకుందే విటి?"

"సినిమాలో అలాగే చూపిస్తారు. ఇదుగో ఇంకో చాక్లెట్"

పాట అయిపోగానే హీరో వచ్చాడు. తర్వాత ముష్టి యుద్ధం. ముందు విలన్ భవనంలో, తర్వాత కొండల మీద.

"ఇందాక ఇంట్లో కొట్టుకున్నారు కదా?"

(11వ పేజీలో ముగింపు)

"తెలుగు జ్యోతి" పంపిణీ గూర్చిన ముఖ్యమైన విషయాలు ఈ సంచికలో 4,5 పేజీలలో చూడండి.

"ఊ" అంది జయంతి.

"ఇప్పుడు కొండల దగ్గరికి ఎలా వచ్చారే?"

"సినిమాలో అలాగే చూపిస్తారు"

అహల్య ఈసారి అమాయకంగా నవ్వలేదు.జంటిల్ గా నవ్వింది. ఆ నవ్వు చూసి జయంతి భయపడింది.

చివర్లో స్టెన్‌గన్‌తో విలన్‌ని కాల్చేశాడు హీరో. తర్వాత సంకెళ్ళు చూపిస్తూ, కులాసాగా నవ్వుతూ, చట్టం గుడ్డిదని చెబుతూ జైలుకెళ్తాడు.

కూతురి చెయ్యి పట్టుకొని బైటికొచ్చింది జయంతి. జనం సినీ నిషాతో మెల్లిగా కదులుతున్నారు. ఇద్దరు కుర్రాళ్ళు డాన్సర్ పాడిన పాట పాడుతూ హుషారుగా నడుస్తున్నారు.

పొలంలో, హలంతో
రెక్కల కష్టం చేసుకో
నా మడిలో విత్తు వేసి
ఫలసాయం నాతో పంచుకో

జయంతి ఆ నాలుగు ముక్కలు విని మనసులోనే 'ఛీ...ఛీ' అనుకుంది.

'ఫలసాయం స్పెల్లింగేమిటమ్మా?' అడిగింది అహల్య.

"నవ్వడక్కు" అంది జయంతి కోపంగా.

## సబ్బుబిళ్ళ

నన్ను రంగు పొత్తిళ్ళలో నుండి
మీ చేతులలోకి లాక్కొగ
మీ ఇంటిల్లిపాదికి చాకిరీ చేసి
అరిగి, కరిగి నురుగై
నీళ్ళలోనైనా తల దాచుకుందామంటే



మీ మురికినే మోసుకొస్తున్నానని
నీళ్ళూ బయటికి గెంటేస్తున్నాయ్
అంటరాని దానివి పొమ్మంటున్నాయ్
కష్టానికి కానుక
బలి, వెలి!

—బోయ జంగయ్య

తెలుగు మాటలకి స్పెల్లింగు ఉంటుందని ఆమెకి తెలీదు. తల్లి మాట్లాడకపోవడంతో అహల్య తనుకూడా "పొలంలో..." అంటూ ప్రారంభించింది.

"ఆ పాట పాడకు" కసిరింది జయంతి.

"సినిమాలో పాటనే ఇది"

"అది మంచి పాట కాదు. నువ్వసలు సినిమా పాటలు నేర్చుకోకు" అంది జయంతి. అహల్య తల్లివైపు ఆశ్చర్యంగా చూసింది. ఇంటి దగ్గర పాటపాడితే 'ఏదీ మళ్ళీ పాడు' అంటుంది. 'చూశారా మీ అమ్మాయి పాటపాడుతోంది' అంటుంది తండ్రితో. ఇప్పుడు మాత్రం సినిమా పాటలు నేర్చుకోవద్దంటుంది.

"ఈ సినిమా అసలేం బాగాలేదమ్మా" అంది అహల్య మొహం చిట్లించి.

జయంతి కూతురి వైపు చాలా ప్రేమగా చూసింది. ఆరేళ్ళ వయసులో తనకింత జ్ఞానం వుందా? లేకపోతే ఇప్పటి పిల్లలకే తెలివి ఎక్కువా?

అహల్య నడుస్తానని అంటున్నా వినకుండా తను ఎత్తుకొని ఇంటికి వెళ్ళింది జయంతి. లోపలికి వెళ్ళగానే భర్తతో చెప్పిందామె.

"చూశారా విచిత్రం! మన సినిమాలు బాగుండవని దీనికిప్పుడే తెలిసిపోయింది"

(తెలుగు సినిమాల ఘనతరమైన కీర్తి గురించి అమెరికాలోని ఆంధ్రులకు(తెలుగువారు కాదు) చెబుతామనే సదుద్దేశంతోనే ఈ కథ.)

—— రచయిత.

*Please find important information about Telugu Jyothi Distribution on P4,5 Picnic and Vinayaka chavithi programs on pages 16 and 17.*

**With Best Compliments From**

"NAMASTE" WELCOME TO

**DELHI PALACE**
INDIAN CUISINE

When you are shopping at 74th. Street (Jackson Heights) Shopping Center Please visit our CUISINE for delicious hot/cold food.

37-33 74 STREET, JACKSON HEIGHTS, NEWYORK-11372 TELE:- (718)507-0666

**LUNCH DINNER CATERING TAKE OUT ORDERS**
**BIRTHDAY PARTIES BUSINESS LUNCHEONS**

**Special Luncheon Mon - Fri : 12 - 4 p.m.**

**VEGETARIAN THALI - $ 3.75** **NON-VEGETARIAN THALI - $ 4.25**
**SOUTH INDIAN THALI - $ 4.75** **TANDOORI MIXED GRILL - $ 5.25**

WEEKEND LUNCH MENU
**Weekend Special SAT & SUN : 1 - 4 p.m.**

*1. SOUTH INDIAN SPECIAL*
Choice of any Appetizers,
Dosa/Uthappam, sambar, chutney $ 5.75

*2. VEGETARIAN THALI*
Choice of Alu Cholay/Mixed Vegetables
Alu mutter, Masala, Dal
Raita, Rice Pulao/Roti, Pickles, Papad $ 4.75

*3. NON-VEGETARIAN THALI*
Choice of Lamb/Chicken/Beef Curry,
Mixed Vegetables, Raita,
Rice/Chapathi/Poori, Pickles,
and Papad. $ 5.75

*4. TANDOORI MIXED GRILL*
Tandoori Chicken, Chicken Tikka,
Sheekh Kabab, Dal,
and Chapathi/Poori. $ 6.75

These prices for carry out orders only:
Full catering service available for slightly more.

Newsday eats
"Lovingly prepared Indian food"
—Sylvia Carter/July 20, 1983

# ఆశావాది

- సీయస్సీ మురళి,
మినియోలా; న్యూయార్క్

అట్టే నేను నిరాశపడను.
నాకెందుకూ నిరాశ?

ఈ మధ్యలో ఇథియోపియాలో ఎంతో మంది ఆయుస్సు లేని జనం చచ్చిపోయారు. ఆకలితో మాడి, దప్పికతో ఎండి అస్థిపంజరాలై కూలిపోయారు, రాలిపోయారు. దుమ్మురంగు శరీరాలతో దుమ్ములో కలిసిపోయారు.

దక్షిణాఫ్రికాలో తెల్లప్రభుత్వం నల్లవాళ్లమీద మరికొన్ని ఆంక్షలు విధించింది. క్యాథమా లో మరో నల్గురు పదమూడు, పద్నాలుగేళ్ళ పిల్లల్ని తినేసింది ఎపార్థైడు. మళ్ళీ మరో నాల్గు కాఫినలు మోసుకుంటూ నల్లవాళ్ళందరూ స్మశానం వైపు ఊరేగింపు వెళ్ళారు. ఊరేగింపుల మీదున్న నిషేధాజ్ఞ ధిక్కరించినందుకు తెల్లవాళ్ల పోలీసులు ప్రజల మీదకు తుపాకులు పేల్చారు. బాష్పవాయువు వదిలారు. నాల్గేళ్ళ పనివాళ్ళతో మొదలుకొని ఆ వాయువులో కళ్ళు మండుతుంటే ముఖం మీద రెండుచేతులూ కప్పుకుని, కళ్ళు నలుపుకుంటూ, బిందువేస్తూ ఏడ్చారు. ఏడుస్తూ వాళ్ళ అమ్మల దగ్గరకు పరుగెత్తారు. అమ్మలు వాళ్ళ ముఖాల మీదకి బాటిళ్ళతో నీళ్ళు చల్లి, కళ్ళు కడిగి సముదాయించడానికి ప్రయత్నిస్తున్నారు.

ఏలుబడ్డ ఊరేగింపులోంచి కుర్రాళ్ళు పోలీసుల మీదకి రాళ్ళు విసిరారు. కోపం వచ్చిన పోలీసులు మరోవరస గుళ్ళు పేల్చారు. మరో ముగ్గురు చచ్చిపోయారు. జనం తొక్కిడికి ఓ ఆరడుజనుమంది నేలపడిపోయి, కాళ్ళు, చేతులు, కణతలు విరిగి, నేలను రక్తప్లావితం చేసారు. మరికొంత పోలీసు బలగం వచ్చి, మరికొంత దండబలం, గుండుబలం ప్రదర్శించింది. ఊరేగింపు చెల్లాచెదురైంది. జోహానస్‌బర్గ్‌లో ఈ ఉరుములు, దద్దరింపులు వినబడలేదు. తెల్లవాళ్ళ ఇళ్ళలో టి.వి.లలో ఈ చావులు, ఈ నెత్తురు కనపడలేదు. ఏంటిమొనీ, క్రోమియం లాంటి అరుదు ఖనిజాలు నింపుకుని ఓడలు పసిఫిక్ మహాసముద్రం వెన్నుమీద ఉత్తరంగా పయనం మొదలుపెట్టాయి.
అయినా నేను నిరాశపడను.

మెక్సికోలో ఆ మధ్య భూకంపం వచ్చి వెళ్ళిన మూడ్నెల్లకి కొత్త పునాదులు వదులైన మరో మహాభవనం కూలింది. మరికొంత మందికి మరణం, ఇంకొన్ని గొంతుకలు హాహాకారాలు. ఆ దేశం సరిహద్దులు విడిచి, మరికొన్ని ఎగుమతులు కదిలాయి ఆ నాడే. మనుష్యు అమెరికా వాళ్ళ కంపెనీలతో కలిసి మెక్సికో వాళ్ళ ప్రభుత్వం వాళ్ళు పెట్టిన కంపెనీల కోసం అమెరికా వాళ్ళ బ్యాంకుల్లో తీసుకున్న అప్పుల మీద మునుపట్నించి పెరుగుతున్న వడ్డీలు ఓ వీసం చెల్లపడ్డాయి. దిగుమతుల మీద ఆంక్షలు వేసిన ప్రభుత్వం మరికొంచెం 'ట్రేడ్ సర్‌ప్లస్' ప్రకటించింది. దేశంలో ధరలు మరికొంచెం పెరిగాయి. పెసో విలువ మరికాస్త తగ్గించి, ఎగుమతులు మరికొంచెం పెంచి, అప్పు మరికాస్త తీర్చెయ్యండన్నాయి ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ డబ్బు సంస్థలు. మెక్సికోలో ప్రజల బ్రతుకులు మరో అంగుళం జారాయి. దరిద్రపాశం మరోకాస్త బిగిసింది.
అయినా ఫరవాలేదు. నేను నిరాశపడను.

ఫిలిప్పీన్‌లో అలజడట. మార్కోసు గూండాలు మరో నల్గుర్ని చంపారట. ఎన్నికలట. ప్రజలు ప్రభువుల్ని ఎన్నుకుంటారట. అకీనో గెల్చానందట. మార్కోసు తనే గెల్చానన్నాడట. రీగన్‌గారు మొదట మార్కోసుని ఎన్నుకొని, ఆశీర్వదించి, మళ్ళీ మనసు మార్చుకుని అకీనోనే దీవించారట. ఆ తర్వాత సైన్యంలో చీలిక. మార్కోసుని కాదని మునుపటి రక్షణమంత్రి తిరగబడ్డ జనం పక్కన చేరాడట. కొన్నిగంటలు సేపు ఆ దేశాన్ని ముగ్గురు ప్రెసిడెంట్లు పరిపాలించారట.
మనీలాలో జనసముద్రం హోరు.
ఎందరైనా చనిపోవచ్చు.
ఎంత రక్తమైనా పారచ్చు.
శికారు చేసేందుకు అమెరికన్ టి.వి.ల వాళ్ళు తయారుగా వున్నారు. మార్కోసు అమెరికాకి ఫోను చేసారట. రీగన్‌గారు ఇంట్లో లేరన్నారట.
హఠాత్తుగా మార్కోసు తప్పుకున్నాడట.
ప్రజలు గెల్చారని చెప్పుకుంటున్నారు.
అమెరికా ప్రభుత్వం, కొత్త పాలకురాల్ని, ఆవిడతో చేరిన పాత భాగస్వాముల్ని మరోసారి దీవించి, రక్షణ ప్రకటించింది. ఫిలిప్పీను ప్రజలకు అమెరికా మీద ప్రేమ, అభిమానం మరికాస్త పెరిగాయట.
మార్కోసు ఉద్యోగాన్ని స్వచ్ఛందు చేసుకున్నాక సకుటుంబ సపరివార సమేతంగా హవాయిలో అమెరికా రక్షణ పటాలం కోటలో కాపురం చేసుకోడానికి తరలివచ్చారట.
మనీలాలో ప్రజల్ని మళ్ళీ ఇళ్ళకెళ్ళిపోయి, మునుపట్లాగా ప్రశాంతంగా జీవనం సాగించమని క్రొత్త నాయకులు విన్నపం చేశారట.
ఫిలిప్పీన్సులో ఈ విధంగా డెమాక్రసీ వికసించిందని నాకు తెలిసిన వాళ్ళెందరో ఆనందించారు.
నాకు మాత్రం ఎందుకూ నిరాశ.

ఆ మధ్యనోమారు నన్నుకన్న నా తెలుగుదేశం లో పుంగనూరు పొరుగున మూగవాడ సెవర్స్‌లో పట్లేక

స్థలాల్లోవున్న చింతచెట్లను ప్రభుత్వం హరిజనాలకు
నిజంగా, సత్యప్రమాణీకంగా హక్కుభుక్తం చేస్తుందనే
వార్త వినేసి, నమ్మేసి, భయంతో, ఆగ్రహంతో పెద్దరైతులు,
షావుకార్లు కలిసి, చింతకాయలు రాల్చుకోవడానికి వచ్చిన
మాలోళ్ళ తలకాయలు రాల్చివెళ్ళారని చదివాను.

గొడ్డళ్ళు, కొడవళ్ళు, గునపాలు, సైకిల్‌చైన్లు,
తుపాకులు, నాటుబాంబులు చేతబట్టుకొని రైతుసంఘం
తరఫున మోతుబరివీరులు మాలజనాలమీద చింతతోపు
ల్లో విరుచుకు పడ్డారని వ్రాసారు.

ఇదే విధంగా ఎక్కడెక్కడో తెలుగుదేశపు
మరుగు ప్రాంతాల్లో ఒరిగిపడుండే పల్లెలు-కారంచేడ్లలోనూ,
పదిరికుప్పాలలోనూ, ముత్తుకూర్లలోనూ "పేట్రేగిపోతున్న"
ఏలగా జనాలకి పెద్దబాబులు బుద్ధిచెప్తున్నారు.

ఇళ్ళంటిస్తున్నారు. చెలరేగిన మంటలు చూసి
జబ్బలు, గుండెలు చరుచుకొని చావునృత్యాలు చేస్తున్నారు.

ఎంత అరచినా, ఎంతమందిని చెరిచినా,
ఎన్నితరాలు తరచినా తీరనికక్ష వాళ్ళది.
అయినా, నాకు నిరాశలేదు.

ఇరాన్‌లో సరే ఆడవాళ్ళకి మళ్ళీ పరదాలు
అలవాటయిపోయాయి. పాకిస్తాన్‌లో ఎఫ్-16లు మరికొన్ని
వచ్చి వాల్తున్నాయి. ఎఫ్-20 లమీదకూడా మోజుచూపెడు
తున్నారు అక్కడ సేనాధిపతులు. జియా నియంతృత్వాన్ని
తొలగించి, అమెరికా వాళ్ళ సౌజన్యంతో నిరంకుశ ప్రజా
ప్రభుత్వాన్ని నెలకొల్పాడు. రాజీవగాంధీని అక్కున చేర్చు
కుంటున్నాడు. పంజాబులో కొందరు సర్దార్లకు బాంబులు,
తుపాకులు శిక్షణ ఇప్పించి ఎలాగైనా ఇండియాని ఖండ
ఖండాలుగా విడదీయమని వెన్నుచరిచి పంపిస్తున్నాడు.

చైనావాడు హాంగ్‌కాంగ్‌ని కబళించడానికి,
కాపిటలిజంతో రతిచేయడానికి సన్నాహం అవుతున్నాడు.
రష్యావాడు కాపిటలిజానికి, కమ్యూనిజానికి ఒకటే ఖనిజం
అని రోజూ నిరూపించేస్తున్నాడు. వాడి స్నేహితుడయిన అమె
రికావాడితో కలిసి భూగోళాన్ని పంచుకున్నాడు. ఉద్వా-
వేజులా అవీ యునైటెడ్ నేషన్స్‌లో రిజిస్ట్రీ చేయించు
కున్నాడు. ఆఫ్ఘనిస్తాన్‌లో వాడు గుచ్చిన జెండా కొయ్య
కోస, అనే చోట కమాల్ రవూఫ్ అనే పదేళ్ళ గుండెకాయ
లో దిగిందట. దిగితే ఒక్కచుక్క రక్తంకూడా కారలేదట.
మరి మా పెరట్లో మేం చేసే తమాషా చూడు అని అమెరికా
వాడు నికరాగువా పొలిమేర్లకి హొండురాస్ వాణ్ని తోలుకెళ్ళి
వాడికి పిస్తోలిచ్చి కాల్పించాడట. ఓ గుండుపెళ్ళి మాడేళ్ళ
శాల్వడార్‌కి తగిలితే, రక్తంముద్దలాంటి వాడిమొండెం వచ్చి,
ఫోంచేస్తూ నే చూస్తున్న T.V. మీద పడింది. ఓ చుక్కనెత్తురు
చెదిరి వచ్చి నా కంచంలో చిమ్మింది. ఫిలడెల్ఫియాలో
తయారైన పేపర్ నేప్‌కిన్‌తో తుడిచేసాను.
నాకన్నీ తెలుసు. అయినా నేను నిరాశపడను.

షా బానో కోర్టుకెళ్ళి గెల్చుకున్న భరణాన్ని తిరగ్గొట్టించి
ముల్లాలు, రాజకీయాల్లోని షా బుఖారీలు మతాన్ని, ధర్మాన్ని
షరియత్తునూ పటిష్టం చేస్తున్నారు. మనుషులేం పోతే
నేం: మతాన్ని రక్షించడం మనిషికి ప్రథమకర్తవ్యం. అందుకు
వాళ్ళని అభినందించాల్సిందే.

అవునట! విశ్వహిందూ పరిషత్తు వాళ్ళు హిందూ
మతాన్ని సుస్థిరం చేస్తున్నారు. పంచములెవ్వరూ మతం మార్చు
కొని పారిపోకుండా సరిహద్దుల దగ్గర కాపలాకాస్తున్నారు. సనా-
తన ధర్మాన్ని ఉద్ధరించేస్తున్నారు.

కన్నెవధువుల మాట సరే. కొందరు వాళ్ళు కాల్చు
కొని చస్తున్నారు. కట్నపిశాచి కరాళనాల్కలు విసుర్తోంది.
తెలుసు. పెళ్ళిళ్ళు చెయ్యలేని తండ్రులు, తల్లులు తాము
కన్నపిల్లల్ని అక్కున చేర్చుకుని ఏడుస్తున్నారు. అక్కడా అక్కడా
విషం ఇచ్చి చంపేసి తామూ చస్తున్నారు.
అయితే మటుకేం, నాకెందుకూ నిరాశ!
నాకేం నిరాశ లేదు.

అడవి ఉన్నాక మరెన్నో జరుగుతాయి.
ఎన్ని అర్థాంతరం చావులన్నా సంభవిస్తాయి. ఎంత రక్తమున్నా
కారుతుంది. ఎన్ని ఆర్తనాదాలన్నా వినపడుతాయి. ఎన్ని
తేళ్ళు, ఎన్ని కుందేళ్ళు, ఎన్ని పేగలు. ఎన్ని మేకలు,
ఎన్ని ఆవులన్నా కూలొచ్చు.
వీటిల్లో నిరాశకు తావేది?

రేగనగారు, పోప్‌గారు, గీతాచార్యుడు గారు,
మా అమ్మమ్మగారు, ఇలా ఎంతమంది, ఎన్నిచోట్ల ఎన్ని
సార్లని చెప్పలేదూ నిరాశ ఒక అనాసక్తికరమైన జబ్బని.
అందుకే నేను నిరాశపడకూడదు.

ఏమరుపాటున ఏం ముట్టుకున్నానో ఏమిటో!
నా చేతికూడా కొంచెం నెత్తురంటుకుంది.
అంతమాత్రానికే నేనేం నిరాశపడను.
నాకెందుకూ నిరాశ.
నేను ఆశావాదిని.

*[ఇది నిజాన్ని ఆధారం చేసుకుని నే చేసిన స్వంతరచన. ఇంతవరకూ ఎక్కడా ప్రచురింపబడలేదు. దేనికీ అనువాదం కాదు.

— రచయిత.].



# ఎండా కాలమ్' - వేసవి పానీయాలు

## SUMMER DRINKS

- సుబ్బులక్ష్మి.

వేసవి వచ్చేసింది - వేడి, ఉక్క, దాహమూ యథా ప్రకారమే. మళ్ళీ మళ్ళీ కోకకోలాలు, జ్యూస్‌లు త్రాగి విసుగెత్తిపోతుంది. పైగా సోడాలు మంచివి కావేమో అని సందేహం. వాటిలో కెమికల్స్, కఫీన వగైరాలు. కానీ, ఇవే కాకుండా, అనేక రకాల మంచి DRINKS మనం ఈ వేసవికాలంలో చేసుకోవచ్చు. కొత్తగా, సరదాగా, ఉంటుందీ, దాహం తీరుతుంది. పైగా ఇవి తయారుచేయటం చాలా సులభం. కొన్ని DRINKS వ్రాస్తాను:

① **FRUIT SODA:** FOR EACH DRINK:

Ⓐ ఒక నిమ్మకాయ గాని, నారింజ పండు గాని రసం [డబ్బు నిమ్మ అయినా సరే]

Ⓑ 2-3 టేబుల్ స్పూన్స్ పంచదార.

Ⓒ పండు తొబాకు తొక్క - ఒక సన్నటి చీలిక.

చేసే విధానం: ① పళ్ళ రసం, తొక్క, పంచదార బ్లెండరు కప్పులో పోసి, మూత వేసి HIGH SPEED లో ఒక నిముషం తిరియపెట్టండి. ② పొడుగు పాటి గ్లాసులో CRUSHED ICE బాగా వేసి (ALMOST నిండుగా) ఈ రసం పోసి, క్లబ్ సోడా లేదా SELTZER తో నింపండి. FRESH గా స్ట్రా వేసి అందరికి అందించండి.

② PINE APPLE TWIST: [రెండు గ్లాసుల చేయడానికి]

కావలసినవి: ① నిమ్మపండ్లు - 2;
② ఒక కప్పు అనాస పండు రసం;
③ రెండు టేబుల్ స్పూన్స్ MORASCHINO CHERRY JUICE
④ ఒక టేబుల్ స్పూన్ సుగర్.
⑤ MORASCHINO CHERRIES - 2
⑥ ICE CUBES.

చేసే విధానం: ① నిమ్మపళ్ళ తొక్క ఒక SPIRAL లాగా తీయండి. ఆ తొక్కను పొడుగు పాటి గ్లాసు EDGE మీద తొక్క చివరలో నిలబెట్టండి. [ఇది ఊరికే తమాషాగా కనపడటానికి మాత్రమే]. ② నిమ్మపళ్ళ రసం (గింజలు లేకుండా), అనాస పళ్ళ రసం, చెర్రీ పళ్ళ రసం, పంచదార బ్లెండరు పెద్దకప్పులో పోయండి. అందులో 3 వంతుల వరకూ ICE CUBES పోయండి. ③ మూత వేసి HIGH SPEED లో THICK & CREAMY గా అయ్యేంతవరకూ ఉంచండి. ④ గ్లాసుల్లో పోసి ఒక CHERRY పైన పెడితే తాగడానికి రెడీ.

③ కేలరీలు, బరువు పెరగటం - ఇలాంటి గొడవలు లేని వాళ్ళకి FRUIT CREAM DRINKS OR FRAPPES:

కావలసినవి: ఒక కప్పు పైనాపిల్ ముక్కలు (చిన్నవి)
రెండు TABLE SPOONS పంచదార.
$1\frac{1}{2}$ CUPS EVOPARATED MILK
$\frac{1}{2}$ కప్పు COARSE CRUSHED ICE.

చేసే విధానం: మొదటి మూడింటినీ (ICE కాకుండా మిగిలినవి) BLENDER CUP లో పోసి, HIGH SPEED లో 30 సెకన్లు ఉంచండి. తరువాత ICE కలిపి మరొక 10 సెకన్లు ఉంచండి (HIGH SPEED లో).

* పైన్ ఏపిల్ బదులు మామిడిపండు PULP OR బొప్పాసి ముక్కలు వేయవచ్చు.

NOW, SERVE IN TALL GLASSES OR GLOBETS.

④ **COLD COFFEE:** [మీరు కాఫీ తాగేవార్లైతే మాత్రమే] BLENDER CUP లో సగానికి ICE CUBES. దానికి 3/4 CUP DOUBLE STRENGTH COLD BLACK COFFEE ఒక టేబుల్ స్పూన్ పంచదార (బరువు సమస్య లేక పోతే ఒక 1/4 CUP HEAVE CREAM కూడా వేయవచ్చు). మూత వేసి HIGH SPEED లో THICK & CREAMY అయ్యే దాక కొట్టి వెంటనే SERVE చేయండి.

⑤ కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలు సన్నగా ఉన్నారని బాధపడుతుంటారు. ఈ క్రింది DRINK TRY చేయండి: ప్రొటీన్లు, వైటమిన్లతో పాటు రుచికూడా అద్భుతం.

కావలసినవి: ① ONE CUP NON FAT DRY MILK SOLIDS - [CARANATION ETC. BRAND] ② రెండు కప్పుల ఆరెంజ్ జ్యూస్. ③ BREWER'S YEAST $\frac{1}{2}$ CUP; ④ EGG YOLK 1 ⑤ ONE TEA-SPOON CORN OIL; ⑥ $\frac{1}{2}$ BUNCH WATER CRESS LEAVES AND STEMS; ⑦ 1 CUP WATER

నీళ్ళు తప్ప మిగిలినవన్నీ BLENDER JAR లో పోసి, మూత వేసి, BLENDER LOW SPEED లో START చేసి ఆది SPEED కి రాగానే, HIGH SPEED లోకి మార్చి 30 SECONDS BLEND చేయండి. మూత వేసి BLADES తిరుగుతూండగానే 1 CUP నీళ్ళు పోయండి. 5 TO 10 SECONDS అవగానే రెడీ. ICE మీదగానీ REFRIGERATOR లో ఉంచి కూల్ చేసి ఇవ్వండి. రోజుకి రెండు, మూడు లేదా నాలుగుసార్లు తాగవచ్చు కొందరికి పాలు పడవు* అలాంటి వాళ్ళకు, ఎక్కువగా పై * డ్రింకు తీసుకుంటే విరోచనములు కావచ్చు*.

'HAPPY COOL SUMMER'



# ఆణిముత్యాలు - PRECIOUS PEARLS

Pt. Venkat N. Kanumalla Ph.D
Flushing, New York

1. కుప్పించి యెగసిన కుండలంబుల కాంతి । గగన భాగంబెల్ల గప్పికొనగ
నురికిన నోర్వక యుదరంబులోనున్న । జగముల వ్రేగున జగతి గదల
చక్రంబు జేపట్టి చనుదెంచు రయమున । పైనున్న పచ్చని పటము జార
నమ్మితి నాలావు నగుబాటు సేయక । మన్నింపుమని క్రీడి మరల దిగువ
కరికి లంఘించు సింహంబు కరణి మెరసి
నేడు భీష్ముని చంపుదు నిన్ను గాతు
విడువుమర్జున యనుచు మద్విశిఖవృష్టి
దెరలి చనుదెంచు దేవుండు దిక్కు నాకు.

Bhishma is recollecting here a scene from the just concluded Kurukshetra war. "Pierced from the sharp arrows from Bhishma, Lord Krishna wanted to kill Bhishma and when He jumped down from the chariot, the lustre from his earrings illuminated the whole sky. As He was rushing towards Bhishma, all the worlds in His stomach experienced a great turbulence. In the haste of His coming adorning the Sudarshana chakra, His upper garment fell down. Arjuna begged Krishna to retract and not to insult his valour. That Lord Krishna, who is declaring to Arjuna, "Leave me and today I am going to kill Bhishma and protect you" and rushing as a lion pounces on an elephant is my only Lord.

2. హరివార్త వెరుగు వారికి । హరి పదములు దలచు వారికి నవరతంబున్
హరి కథలు వినెడు వారికి । మరణాగత మోహ సంభ్రమము లేదనఘా!

There is no anxiety created by the delusion that death is approaching for those blessed people who always enquire about Lord Hari, who always worship the feet of Lord Hari and who always listen tot eh accounts of Him.

3. హరిమయము విశ్వమంతయు । హరి విశ్వమయుండు సంశయము పనిలేదా
హరిమయము గాని ద్రవ్యము । పరమాణువు లేదు వంశపావన వింటే.

This entire world is filled with Lord Hari. There should be no doubt that Lord Hari is Omnipresent and there is not even an atom in all the worlds that is not permeated by Him.

4. కమనీయ భూమి భాగములు లేకున్నవే? పడియుండుటకు దూదిపరుపులేల?
సహజంబులగు కరాంజలులు లేకున్నవే? భోజన భాజన పుంజమేల?
వల్కలాజినావళులు లేకున్నవే? కట్ట దుకూలాల సంఘాతమేల?
గొనకొని వసియింప గుహలు లేకున్నవే? ప్రాసాద సౌధాది పటలమేల?
ఫలరసాదులు గురియవే? పాదపములు,
స్వాదుజలముల నుండవే? సకలనదులు
పొసగ భిక్షలు పెట్టరే? పుణ్యసతులు
ధన మదాంధుల కొలువేల? తాపసులకు.

Are there no vast plains of Land?
What for cushion beds to lie down?
Don't we have our natural hands and palms?
Why all the utensils to eat?
Is there no bark, leaves and hides in plenty?
Why these bales of silks to wear?
Do we not have caves to live in?
Why these buildings and mansions?
Are the trees not giving plenty fruits?
Aren't the rivers giving sweet waters?
Haven't the pious ladies ever giving us the alms?
Why should the sages serve the arrogant rich?

5. రక్షకులు లేని వారల, రక్షించెద ననుచు చక్రి రాజై యుండన్,
రక్షింపుమనుచు నాకనరు, నక్షము ప్రార్థింపనేల యాత్మజ్ఞునకున్.

For the religious minded who know about the self, there is no necessity to approach a mere human for protection when the Lord Vishnu is always there to protect the unprotected.

అదికాదు భజన మనసా ॥అ॥
ఎదలో నెంచుటొకటి పయ్యెదలో గల్గినచో నొకటి ॥అ॥
గొప్పతనమునకై యాస కుచ్ఛితవిషయ పిపాస
మెప్పులకై బహు వేసమిడి ఉప్పతిల్లెదరు త్యాగరాజవినుత ॥అ॥
— శ్రీ త్యాగరాజస్వామివారు
యదుకుల కాంభోజి రాగం, ఆది తాళం.

N. SETHIA (N.Y.), INC.

IMPORTERS OF BURLAP & HEMP
EXPORTS - YOU ASK, WE WILL SUPPLY

**Vivek Bendre**
VICE PRESIDENT

310 MADISON AVENUE, SUITE 704
NEW YORK, N.Y. 10017
TEL: 212/557-1114/15/54
TLX: WU 128250

తెలుగు కళాసమితి రాబోవు కార్యక్రమములు:

1. వనవిహారము, ఆగష్టు 3 1986, న్యూజెర్సీ
2. వినాయక చవితి, September 6, 1986, న్యూయార్క్
3. దీపావళి, నవంబరు 1, 1987, న్యూజెర్సీ
4. శరద్రాత్రి, జనవరి 10 లేక 24, 1987, న్యూయార్క్
5. ఉగాది, ఏప్రెల్ 4, 1987, న్యూజెర్సీ
6. త్రిమూర్తి ఆరాధన, మార్చి, 87, న్యూజెర్సీ
7. చలనచిత్రప్రదర్శనలు, ఆగష్టు 86 లో

ఇంకా ఎన్నో

వినాయకచవితి, సెప్టెంబరు 6, 1986

RACHEL CARSON INTERMEDIATE SCHOOL
46-21 COLDEN STREET, FLUSHING, NY
AT 12 NOON. పూజ పిల్లలచే
POOJA PERFORMED BY KIDS UNDER THE SUPERVISON OF PT. VENKAT N. KANUMALLA. SNACKS FOR PURCHASE. LIGHT ENTERTAINMENT. DETAILS IN THE NEXT ISSUE.

FOR FURTHER INFO: MR. SASTRY (201) 390-4037, MR. DAMA (718) 762-7173 DR RAO (718) 886-464, MS. CHIMMIRI (718) 445-6098

....................................................................................

Answer to Question of the Month : (Page no. 4 of June '86 issue)

Q : Can you put the following units of measures in an order of shortest to longest - inch, mile, nautical mile, hand, league, rod, fathom, millimeter, furlong and centimeter ?

A : The order is : millimeter, centimeter, inch, hand (4"), fathom (6'), Rod ($16\frac{1}{2}$'), furlong (660'), mile (5280'), Nautical mile (6076') and of course, league is the longest (3 miles).

---

Question of the Month : July, 1986 (answer in next month's issue)

Q : What is that used to be made of linen with silk fibres, but now it is made up of cotton-linen blend with nylon fibres ? One hint : the front is slightly magnetic and you see this and use this every single day !

---


# OUR COMPLIMENTS

# TO

# B & A SECURITIES CORPORATION

## ...For a job well done...

We appreciate their acumen in Private Placement Real Estate investments and maintaining highest standards of professionalism.

**B & A Securities Corporation**
**477 E. Butterfield Road, Suite 401**
**Lombard, Illinois 60148**

**Chinna B. Boddipalli, President**

**In Illinois: 312-964-2255**
**Toll Free: 800-323-6368**

Balcor
An American Express Company

AMERICAN EXPRESS

తెలుగు కళాసమితి (TFAS)

సమర్పించు

# వనవిహారకార్యక్రమము (PICNIC)

SUNDAY, AUGUST 3, AT GROVE #2, JOHNSON PARK, RIVER ROAD

10 A.M. New Brunswick, NJ 10 A.M.

Games for children and adults. Please bring any outdoor games you have. POT LUCK LUNCH. PLEASE BRING EXTRA FOR ANOTHER FAMILY. Bring water bottles too. Tennis courts next to the lot. Please get prepared for the games.

DIRECTIONS:

1. On Route 287 North or South take Route 18 South (or East) towards Highland Park. After approximately 3 miles (Metlars Lane Traffic Light) Route 18 South makes a right turn. You proceed straight on River Road and make the first right turn(entrance to the park) At next intersection make a left. After 100 yards fine GROVE #2 on right. Park in the parking lot.
2. New Jersey Turn Pike to Exit 9 to Route 18 North - After the second light take Route 27 North - At light make a left (River Rd) Next light (Cedar Lane) make a left - At intersection make a right - Find Grove #2 after 100 yds. on left.
3. Route 1 North or South to Route 18 North (or West) and follow directions as in 2. ↑ MR. RAMMOHAN (718) 565-7543

FOR INFO: Mr. Sastry (201) 390-4037, Ms. Akkapeddi (201) 267-7424, Ms. Chimmiri (718) 445-6098, Mr. Vemuri (201) 249-8468.

We are an international bank with a large network of Branches in India and 26 overseas offices in key financial centres in 11 countries including at Manhattan, New York and San Francisco, California, in U.S.A. We offer a range of comprehensive banking facilities including:

◇ Checking and Savings Accounts (at New York Branch)

◇ Certificates of Deposit including Euro dollar deposits

◇ Remittance Facilities

◇ Support and assistance for promotion of trade, investment, joint venture industries etc., in India and abroad.

*With the best compliments of*

**Bank of India**

(A Government of India Undertaking)

**It is the quality of service that makes the difference.**

**NEW YORK BRANCH**
Member: FDIC
277 Park Avenue
New York, N.Y. 10172
Telephone: (212) 753-6100

**SAN FRANCISCO AGENCY**
417 Montgomery Street
Suite #1000
San Francisco, California 94104
Telephone: (415) 926-6326

# మన కార్యకలాపాలు - ఒక పరిశీలన

ఇచ్చట మా అమ్మాయి, అల్లుడుగారు డాక్టర్లుగా వున్నందున, మేము లోగడ రెండు సార్లు వచ్చి రెండు సంవత్సరములు వుండినాము. ఇండియా నుండి ఇక్కడకు వచ్చే ముందు ఒక విధమైన అభిప్రాయముండేది. Who are you? అంటే I am Indian అని అంటారేమో ననుకొన్నాను. గానీ, యిచ్చట పరిస్థితులు చూచిన తర్వాత చాలా నిరుత్సాహపడినాను. 1979-81 సంవత్సరములలో యిచ్చట జరిగిన తెలుగు సభలకు హాజరు కావటము జరిగినది. అది చూచిన తర్వాత చాలా నిరుత్సాహపడి, అప్పట్లో తెలుగువెలుగు పత్రికకు కొన్ని వ్యాసములు వ్రాసి పంపితే అవి ప్రచురించారు. చికాగో తెలుగు మహాసభ జరిగిన తరువాత, కొంతమంది కళాకారులు (ఇండియా నుండి యిచ్చట సభకు ఆహ్వానించిన వారిలో కొందరు) స్వంత ఆర్జనకై చాలా చోట్లు తిరిగి, వారి వారి కళానైపుణ్యం చూపిస్తూ తిరిగి యిండియాకు వెళ్ళినారు. చికాగో మహాసభలో ఒకరియందు మరొకరికి ద్వేషభావములు పొడచూపినవి. ఆ విషయాలలో ఇక్కడి చాలామంది కార్యకర్తలు బాధపడినారు.

మరల యీ సంవత్సరము మార్చిలో యిండియా నుండి యిచ్చటకు వచ్చినాము. ఇచ్చట మన తెలుగువారి పరిస్థితులలో చాలా మార్పు కనిపించింది. 'తెలుగుజ్యోతి' పత్రిక కూడా ప్రారంభించినారు. ఇందు వ్యాసములు, కథలు వగైరా బాగుగా ప్రచురిస్తున్నారు. తెలుగు స్కూళ్ళు నడుపుచున్నారు. కల్చరల్ ప్రోగ్రాంలు జరుపుచున్నారు. వీటివల్ల, ఇచ్చట వున్న తెలుగువారు, వారి వారి పిల్లలతో, తెలుగులో మాట్లాడుట, తమపిల్లలను రెగ్యులర్‌గా స్కూళ్ళకు తీసుకవెళ్ళుట, అచ్చట వారలకు తెలుగు నేర్పించడముతో బాటు, అచ్చటికి వచ్చిన తెలుగు పిల్లలలో ఐక్యతాభావము ఏర్పడుట, అలాగే పిల్లల తల్లిదండ్రులు డిబేట్లు వగైరాలు జరుపుట చూచి చాలా సంతోషించినాను. ఇంత ముందడుగు వేస్తారని నేను వూహించలేదు. ఈ విధముగా క్రమము తప్పకుండా స్కూళ్ళు నడిపి, కల్చరల్ ప్రోగ్రాంలు వగైరాలతో చిన్నారి బాలబాలికలను వుత్తేజపరచిన, ఇకముందు తెలుగు వారందరూ ఒకటిగా వుండే అవకాశము చాలా వున్నది. ఇందుకు ప్రత్యేకముగా తెలుగుజ్యోతి కమిటీ సభ్యులను అభినందించాలి. వారి ప్రోత్సాహముతో, పట్టుదలతో స్కూళ్ళను నడుపు టీచర్సు, ఉచితముగా చిన్నారి బాలబాలికలకు శ్రద్ధతో చదువు చెప్పుట చాలా ఆనందదాయకమయిన విషయము. పిల్లల భవిష్యత్తును గూర్చి ఆలోచించి, ముందుకు వచ్చిన పెద్దలకు, తెలుగు జ్యోతి కమిటీ సభ్యులకు, స్కూళ్ళలో పిల్లలకు, మిగతా అందరికి అభినందనలను తెలుపుకుంటున్నాము. ఇదే విధముగా అమెరికాలో నున్న తెలుగువారు, వారు వుండే ప్రాంతములలో తెలుగు స్కూళ్ళు నడిపి, కల్చరల్ ప్రోగ్రాములు జరుపుతూ తెలుగు బాలబాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాలని ఆశిస్తూన్నాను.

ఇట్లు: బెల్లపు సత్యనారాయణ.

ప్రస్తుతం: West Caldwell, N.J. విజయవాడ - 10 జూన్ 1, 1986.

రాము. దేవుడు మన పాపాల్ని పోగొట్టి, మనల్ని క్షమించాలంటే ఏం చేయాలి? - అని అడిగారు టీచరు.
'ముందుగా మనం పాపాలు చేయాలి'

— జె గణపతిరావు, నిడుబ్రోలు


Professional Quality Transfer of VIDEO TAPE through

**DIGITAL SYSTEM**

(From PAL (for India/Pakistan) to NTSC (for U.S./Canada) or NTSC to PAL)

FREE PICK-UP and FREE DELIVERY DOOR-TO-DOOR ANYWHERE IN THE U.S./CANADA AT NO EXTRA CHARGE.

Transfer done at very competitive rates.

NO FLICKERING • NO COLOR DROP • COPY AS GOOD AS THE ORIGINAL




**Ask for Sam**

**R.K. VIDEO DUB INC.**

60-15 Roosevelt Ave., Woodside, N.Y. 11377

CALL TOLL FREE 1-800-851-8514 (Outside N.Y. State)

IN N.Y. STATE, CALL (718) 639-2881 • (718) 779-5144 • (718) 429-2757

IN CANADA, CALL TOLL FREE 1-800-263-8181

Ask for Rita or John

IN FLORIDA, CALL (305) 372-9443

PAUL R. RAJAN

ATTORNEY AT LAW

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

195 MAIN STREET
METUCHEN, NJ 08840
(201) 321-1991

233 BROADWAY, SUITE 771
NEW YORK, NY 10279
(212) 406-3923

EVENING & WEEKENDS APPOINTEMNTS AVAILABLE

ఎముక

రాజుకి ఒక్కసారి గుండె ఆగినంత పనైంది. అక్కడ ఒక అరుగుమీద ఇంకా ఎన్నో ఎముకలున్నాయి. మనిషి కపాలం. ఇంకా చాలా చాలా వున్నాయి. వాటి పక్కనే ఓ యువకుడు— అంటే సుమారు పాతిక సంవత్సరాలు వుంటాయి. అతను ఒకొక్క ఎముకని తీసి ఓ సంచీలో వేస్తున్నాడు.

రాజుకిది చూడంగానే భయంవేసింది. మళ్ళీ నిలదొక్కుకుని "ఏవండీ" అని పిలిచాడు. పనిలోవున్న ఆ యువకుడు తల పైకెత్తి రాజుని చూసి కొంచెం ఖంగారుగా చేస్తున్న పనిని ఆపి. రాజు దగ్గరకు వచ్చి "ఎవరండి మీరు? ఏం కావాలి" అన్నాడు కొంచెం ఆత్రంగా. రాజు తన చేతిలోవున్న రెండు ఎముకలని అతనికి ఇచ్చాడు. అతను వాటిని చూడగానే ఆనందంగా "మీకివి ఎక్కడ దొరికాయండి. వీటికోసం వెతకలేక చచ్చిపోతున్నాను సార్" అన్నాడు నవ్వుతూ.

రాజు కోపం ఆపుకోలేకపోయాడు. అతని కాలర్ పట్టుకొన్నాడు. "చెప్పు నువ్వు ఎవరిని హత్య చేశావు" అన్నాడు గద్దిస్తూ. ఆ వ్యక్తి గింజుకుంటూ "వదలండి సార్. నేను హత్య చేయడమేమిటి" అన్నాడు వదిలించుకోడానికి ప్రయత్నిస్తూ. "నువ్వు హత్య చెయ్యకపోతే ఈ ఎముకలు నీ దగ్గరికి ఎలా వస్తాయి" అన్నాడు రాజు కోపంగా. ఆ వ్యక్తి ఒక్క నిమిషం రాజుని విచిత్రంగా చూసి. ఒక్కసారి గట్టిగా నవ్వాడు. "భలేవారేసార్ నేను మెడిసిన్ చదువుతున్నాను. అవి మా కాలేజీలో చదువుకోనమని కొనుక్కున్న ఎముకలు" అన్నాడు ఇంకా నవ్వుతూ. రాజు ఒక్కసారి ఖంగుతిన్నాడు. ఇది వినగానే రాజు తను కాబోయే సి. ఐ. డి. గా కన్న కలలన్నీ ఒక్కసారి కూలిపోయాయి. విరాళగా బుర్ర గోక్కున్నాడు.

—గిడుగు స్నేహలత

## దుర్గాస్తవము

- బ్రహ్మశ్రీ తణుకుల విశ్వనాథ
భాగవతార్, కాకినాడ.

కంటికి రెప్పట్టుల కడు జాగరూకతతో
బిడ్డలంగని బెంచు తల్లి వీవు
అన్నదమ్ముల గని పెన్నిధులని
కూరిమి వెక్కించు అక్క చెల్లెండ్రు నీవు
నా యమ్మ నాయయ్య నా కన్నవారని
గొబ్బున ప్రేమించు కూతు వీవు
ప్రాణంబులన్నియు భర్త కర్పించి
ఇల్మర్యాద కాపాడు భార్య వీవు
కార్యహేతువు నీవు జగంబు నీవు
నీవె యంతయు ఎద్దియు గావ నీవు
నీదు తత్వంబు దెలిసి వర్ణింప దరమె
ఆశ్రిత జనార్తి భర్గ! మాయమ్మ దుర్గ.

(భాగవతార్ గారు కాకినాడ వాస్తవ్యులు. ఆంధ్ర, ఆంధ్రేతర రాష్ట్రాలలో హరికథా గానం చేస్తూ కీర్తి గడించారు. వీరు బాల భక్తి కీర్తనలను వ్రాసి ప్రచారం చేస్తున్నారు ..........)

## అక్షయగీతి



నేను నిలిచిన యుద్ధారుణీ స్థలాన
ఎన్నిమారులు నడచిపోయితివో గాని
నీదు పదమింతయైన కందినదిలేదు
శిరము రవ్వంతయును నెఱసినది లేదు!

శిశిరమ్ము మాపైని శీతకన్ను వహింప
క్రొంగ్రొత్త తలపులు కూర్చి, కూర్చి!
ఆకులు రాలిన ఆశాలతలకెల్ల
అందాల తలి రాకులతికి, యతికి!
ముదిమివాసము సేయు పూల మనస్సుల
నెత్తావి సిరులెల్ల నింపి, నింపి!
కలతచే బెదరు కోకిల గొంతు సవరించి
నెయ్యంపు పాటలు నేర్పి, నేర్పి!
వికృతమైపోయినట్టి మా ప్రకృతి రమకు
ముద్దు ముద్దుగా వింత సొమ్ముల నమర్చి
కనుల విందొనరించు యుగాది రాజ
క్షయ "ము" లేనట్టి నేత! అక్షయ ప్రదాత!

—ఎం.పి.జానుకవి

"మీ యండ దండతో మా జ్యోతికి రక్షణ!
దీన్ని పోషించే భారం మీదే!!!!"


# We bring you 78 years of service. Dedication and Experience... ...We bring you our image —

We bring you the experience and growth of 78 years of Banking Services.

The image that is solid, sincere and diversified with worldwide network of 60 Overseas branches/offices located over 14 countires spread out all over the continents. We have a wide network of about 1900 branches all over India.

The bank has thus over the years acquired an excellent national standing and an International status. We believe our success and image speaks for itself.

Services:
1. Deposits at Competitive Rates
2. Financing of International Trade
3. Foreign Exchange
4. Remittances to India and Other Countries.

Please call for further information:

**Bank of Baroda**
(A Govt. of India Undertaking)

One Park Ave., New York, New York 10016
Phone: (212)578-4550

Member FDIC

FOOD FOR THOUGHT

Mr. Andavolu Venkata Dikshitulu
Irvington, New York.

Numbers provide a good variety of recipes and delicious ones from the food stuff of Mathematics. There were great pioneers in this field who handed down to us their best preparations. I shall endeavour to place before you with two purposes: One to taste and enjoy for yourself and Two, to encourage you to try to invent some more, if not now, in future, when you have leisure or appetite.

RECIPE: 1 : NUMBERS: If you are asked: "What is a number?", the answer at the tip of your toungue naturally is "1 or 2 or 6 or 135" like that. But are you correct? Those are only symbols. A number is essentially a concept. Since concepts, being abstract, have no concrete forms, there arose the necessity of representing those concepts with concrete forms or symbols. Thus 1,2,3,4 etc. were the inventions of the pioneers in the field of intellect during earlier periods of our civilization. And with these symbols or the so called numbers that we have got scores and scores of recipes. As an example, number 1, unity as it is called has a unique character of being upright and unbending; Whatever figure you multiply by it or divide by it remains unchanged.

RECIPE: 2 : PYTHOGORUS: Pythogorus is quite a favourite person to all from young students to grey-haired professors of Mathematics. By studying the relationship among the sides of right angled triangles carefully and patiently, he established an everlasting and undisputed equation: $a^2 + b^2 = c^2$, where 'c' is the hypotenuse, and the other letters represent other sides of the right-angled triangle. Pythogorus has got the distinction of remaining unchallenged till to-day; but Newton and even Einstein are not that fortunate, as some of their theories are lately "disproved". But in no way, did it diminish the hallow of those august personalities. It, at best, enhanced the knowledge of those who worked on the theories of Newton and Einstein.

Even though, Pythogorus originally meant his equation to be applied in the field of Geometry, his successors in Mathematics stretched to the field of Algebra and the equation gave

(continued on page 23 )

INDIA BAZAAR

FOR FINEST INDIAN GROCERIES & LATEST TELUGU VIDEO MOVIES

VISIT US AT

INDIA BAZAAR

NEW YORK
42-65 Main St., Flushing, N.Y. 11355
(718) 358-5252
OPEN 7 days 10:00 AM to 7:30 PM

NEW JERSEY
170 South Main St., Metuchen, N.J. 08840
(201) 549-8444
Tue-Fri 2:30 PM-7:30 PM
Sat-Sun 11:00 AM-7:30 PM (Monday closed)

204 Hudson St., Hoboken, N.J. 07030
(201) 653-8116
Mon-Fri 4:00 PM-8:30 PM
Sat-Sun 10:00 AM-7:30 PM

GANESH GROCERIES

72-26 37th Ave., Jackson Heights, N.Y. 11372
(718) 458-7100
OPEN 10:00 AM to 7:30 PM, closed Tuesday

42-75 Main Street, Flushing, N.Y. 11355
(718) 961-9311
OPEN 10:00 AM to 7:30 PM, closed Monday

COME TO OUR STORES
WHERE QUALITY COUNTS
MORE AND COSTS LESS

Mail orders shipped everyday by UPS/cod

GANESH GROCERIES

Food for Thought ( Continued from page 22)

birth to an unending series of set of numbers called Pythogorean numbers, or Pythogorean triplets or triads. Here are a few examples of them.

| | |
|---|---|
| (1) 3,4,5 | $3^2 + 4^2 = 5^2$ |
| (2) 5, 12, 13 | $5^2 + 12^2 = 13^2$ |
| (3) 7, 24, 25 | $7^2 + 24^2 = 25^2$ |
| (4) 9, 40, 41 | $9^2 + 40^2 = 41^2$ |
| (5) 11, 60, 61 | $11^2 + 60^2 = 61^2$ |

These are only a few examples of Pythogorean numbers. The searching mind fo the mathematicians did not rest contented till a generalization is extracted out of the original one.

As you know, the equation $a^2 + b^2 = c^2$ does not hold good for any values assigned to a,b and c. But the mathematicians did rightly suspect that there must be more and more Pythogorean triplets than were already seen above. And they successfully found formulae that can assign values to a, b and c. By soling the equation they could prove that: $a = m \times n$; $b = (m^2 - n^2)/2$ and $c = (m^2 + n^2)$ where m and n are prime numbers.

Here are some examples of Pythogorean triads obtained for different values of m and n:

| | |
|---|---|
| For $m = 13$, $n = 5$ | $65^2 + 72^2 = 97^2$ |
| For $m = 9$, $n = 7$ | $63^2 + 16^2 = 65^2$ |
| For $m = 11$, $n = 7$ | $77^2 + 36^2 = 85^2$ |

You can find by yourself that if you multiply any of these triads with any number, you get another set of Pythogorean triads.

A glance at the Pythogorean numbers will reveal three curious properties:

(1) One of the legs is a multiple of 3.
(2) One of the legs is a multiple of 4.
(3) One of the legs is a multiple of 5.

*Your Contributions are Welcome - Participate Actively*

WITH BEST COMPLIMENTS FROM

# FLUSHING CARPET CENTER

(TWO CONVENIENT LOCATIONS)

36-51 MAIN STREET
FLUSHING, NEWYORK
353-5000

160-34 NORTHERN BLVD.
FLUSHING, NEWYORK
353-3400

Monday-Friday 9.30a.m.-9.00p.m.
Saturday 9.30a.m.-6.00p.m.
Sunday 11.00 a.m.-5.00 p.m.

FROM STORE TO FLOOR IN JUST ONE DAY

LARGE COMPLETE INVENTORY IN STOCK

BIGELOW, DOWNS, MOHAWK, MASLAND
ARMSTRONG, TARKETT, MANNINGTON, LINOLEUMS
AND MANY OTHER NAME BRANDS

LARGE SELECTION OF NAME BRAND ITEMS
SPECIAL SALE ITEMS EVERY WEEK

WE ACCEPT VISA, MASTER CARD AND AMERICAN EXPRESS CARD

10% REDUCTION WHEN YOU BRING THIS AD.

# మాయ

“రామా నీ దయ” అని చేతులు జోడించి మనసారా నమస్కరించాడు శ్రీనివాసాచారి.

“మన మేం చేసినా క్షమిస్తూ పోవడమే రాముడి వంతా?” అన్నాడు పూజారి నవ్వుతూ.

“అలా కాదు పూజారిగారూ! మనస్సు బాధతో విలవిల్లాడినప్పుడు ఆ మహానుభావుణ్ణి మదిలో నింపుకొని ‘రామా నీ దయ’ అనుకుంటే, మీద వున్న మోయలేని బరువు దింపుకున్నట్టుగా అనిపిస్తుంది” అని గుడిమెట్లు దిగాడు.

శ్రీనివాసాచారిగారిది ఇనుగుర్తి.

తాతల కాలం నుంచి పురాణం చెప్పడం వృత్తి.

శ్రీనివాసాచారిగారి తాతగారు రామాయణాన్ని పురాణంగా చెప్తుంటే విన్న తహశీలుగారు పులకితుడై నలభై ఎకరాల చెలకను వ్రాసిచ్చారు.

## చావా శివకోటి

చెలక నేం చేయాలో తెలీని తాతగారు దాన్ని ‘ఎల్లమంద’ అనే ఆ గ్రామ కాపురస్తుడికి అప్పజెప్పి సాలీనా ఇంత భరణం ఇవ్వమన్నాడు.

ఎల్లమంద మంచి రైతు. పశువులూ, జవాలూ దొడ్డి నిండా నిండుగా వుంటాయి. ఆరు రకాల వ్యవసాయం వుంది. ఒక తరం వరకూ ఆయన సాలుకింత చొప్పున ఇస్తూ పోయాడు.

తరాలు మారినయి.

అంతరాలు లేని కాలం పోయింది.

అన్నదమ్ములులా ఆత్మీయంగా వుండే పల్లియులు వేరు ధోరణికి మొగ్గసాగారు.

ఇంతలో కౌలుదారీ చట్టం వచ్చింది.

దాని పుణ్యమా అని సాలీనా వచ్చే భత్యం ఆగిపోయింది.

ఉగాదినాడు యల్లమంద మనవణ్ణి ఇంటికి పిలిచి రావల్సిన సాలు భత్యం గురించి అడిగాడు శ్రీనివాసాచారి.

“మాకు పట్టా అయింది. తమరికి ఇక కౌలు ఇవ్వాల్సిన పని లేదు. శిస్తు కూడా మేము మా పేరుతోనే కట్టేసాం” అన్నాడు ఎల్లమంద మనవడు.

గుండె ఆగినంత పనయింది శ్రీనివాసాచారికి.

ఏం చేయాలన్నా తోచలేదు. కాలూ చేయీ ఆడనూ లేదు. “బాబూ! మరి మమ్మల్నేం చేయమంటావు?” అని అతణ్నే అడిగాడు.

నవ్వి వెళ్ళిపోయాడు ఎల్లమంద మనవడు.

ఇంట్లో కెళ్ళి భార్య సరస్వతికి చెప్పాడు. పిల్లలకు కాఫీ కలుపుతున్న సరస్వతి అవాక్కయింది. ఇక బ్రతుకుతెరువు ఎలా? అనే ప్రశ్న ఇద్దరిలోనూ మొలిచింది.

ఆ వేళ భోంచేద్దామన్నా మనస్కరించలేదు. దిగులుతో బెంబేలు పడిపోయారు. అలాంటి స్థితిలో శ్రీనివాసాచారి బామ్మరిది రామాచారి వచ్చేశాడు.

ఎదురొచ్చిన అదృష్టంలా భావించి-కూర్చోపెట్టి- పరామర్శ చేసిం తరువాత సలహా అడిగారు భార్యాభర్తలు.

“ఇక్కడ అసలు పట్వారీగారెవరు?” అడిగాడు రామాచారి.

“చెలక ఇలాగయి భుక్తి పోయిందని మే మేడుస్తుంటే పట్వారీ ఎందుకురా?” అని విసుక్కున్నాడు శ్రీనివాసాచారి.

“మీ పోయిన చెలకకు, పట్వారీకి కనెక్షను వుంది. కనుక చెప్ప” అన్నాడు తిరిగి. శ్రీమాన్ మురళీధరరావుగారని- దిబ్బ గ్రామంలో వుంటాడు. అదే ఆయన స్వగ్రామం.

“దిబ్బా!” అన్నాడు ఆశ్చర్యంగా రామాచారి.

“అవును. దిబ్బే! దాని సివారే ఈ ఇనుగుర్తి”.

“ఎంత దూరం?”

“దగ్గరే. మన మాలపల్లి వుందా? దాన్ని దాటితే కనిపిస్తుంటుంది”.

“మీ దగ్గర చెలక సర్వే నెంబరు, పుస్తకం వున్నాయా?”

తాతలనాటి నుంచీ వున్నటువంటి కాగితాలన్నిటినీ రామాచారి చేతుల్లో పెట్టాడు శ్రీనివాసాచారి.

వాటిని ఒకసారి చూసుకొని అవసరమైన


SHAMIANA

SHAMIANA SWEET CENTER
*DIV. OF MAYA OVERSEAS FOOD INC.*

72-27 37TH AVE.
JACKSON HTS. N.Y. 11372.

SWEETS,SNACKS & SAVOURIES OF INDIA AND PAKISTAN

CONTACT MRS. MODI FOR SPECIAL PRICES ON BULK PACKINGS OF SWEETS, SAMOSAS(ALL TYPES), AND OTHER SAVOURIES FOR *TFAS* READERS.

(718) 458-8512

*MAIL ORDERS PROMPTLY EXECUTED.*



**Krishna M. Vempaty**
ATTORNEY AND COUNSELLOR AT LAW

*All legal services including Discrimination, Real Estate, Wills, Estates Accidents, Family Law & Immigration*

BACHELOR OF LAWS (OSMANIA)
MASTER OF LAWS (OSMANIA)
MASTER OF COMPARATIVE LAWS
(PENNSYLVANIA—IVY LEAGUE)
FORMERLY OF THE DELHI LAW FACULTY

1123 BROADWAY
ROOM 302
NEW YORK, NY 10010
(212) 242-3333

## మాయ

వాటిని చేతపుచ్చుకొని హుటాహుటిన బయలు దేరి వెళ్ళాడు రామాచారి.

దిబ్బ చేరేసరికి భోజనం వేళ దాటిపోయింది. పొద్దేమో దాదాపు పడమటకు వాలింది. పట్టు వదలని విక్రమార్కుడిలా మురళీధరరావు గారిల్లు - దిబ్బ నడిబొడ్డునున్న మండువా లోగిలి- అని తెల్సుకొని లోనకు ప్రవేశించాడు. మెట్లెక్కి వరండాపైన నిల్చుని అడిగాడు 'పట్వారీగా రున్నారా?' అని.

'భోంచేస్తున్నారు. వస్తారు కూర్చోండి' అని లోపల నుంచి ఒక గావుకేక వినిపించింది. ఎక్కడ కూర్చోవాలా? అని చుట్టూరా చూశాడు పాపం. ఏమీ- అంటే, బల్లకానీ, మంచం కానీ, కుర్చీ కానీ, చివరికి చాపచింకి కూడా అక్కడ కనిపించలేదు. దూరంగా చూరు క్రింద మాత్రం పొడుగాటి పడవ బల్లొకటి శిథిలావస్థలో వుండి కనిపించింది. దానెదురుగా ముక్కాళ్ళ పీట వుంది. మెల్లిగా వెళ్ళిన రామాచారి ఆ బల్లపై బాసీపెట్టేసుకుని కూలబడ్డాడు. అరగంటపైన గడచిం తరువాత మురళీధరరావుగారు రాజసంగా బయట కొచ్చారు.

వినయంగా లేచి నమస్కరించాడు రామాచారి.

"ఏమిటి విశేషం?" అన్నాడు ముక్కాలిపీట మీద పాటంగా కూర్చుంటూ.

బావగారైనటువంటి శ్రీనివాసాచారిగారి చెలకను గురించి తెచ్చిన కాగితాల్నిచ్చి వివరాలు చెప్పాడు.

అంతా విని- కాగితాలు చూసి- "అవును. కౌలుదారీ చట్టం క్రింద చానాకాలం నుంచి వాళ్ళు కౌలు చేస్తున్నారు గనుక ఇచ్చారు' అన్నాడు తాపీగా పీటీవక్క నమిలి.

'చావు కబురు ఎంత చల్లగా చెప్పాడు వెధవ' అనుకొని "అయ్యా! వున్న ఒకావొక్క ఆధారం మా వాళ్ళకు అదే. తమరు కొంచెం కనికరించాలి. ఖర్చు అవుతుంది. నాకు తెలుసు. అయినంత ఇచ్చుకుంటాం. లేదా ఆ చెలకలోనే తమరు కొంత తీసుకుందురుగాని, ఇది గనక చేస్తే- మీకుగాను మీరు- ఆ కుటుంబానికి ఆకలి బాధ తీర్చినవాళ్ళవుతారు" అని కాళ్ళావేళ్ళా పడి ప్రాధేయపడ్డాడు రామాచారి.

అంతా విని చాలా ఆలోచించాడు మురళీధరరావు. భరణాల మీదా- మాన్యాల మీదా ఈ చట్టం ఎంతవరకు- వర్తిస్తుందో తెలుసుకున్నాడు. ప్రదేశాన్ని సర్వే నెంబరు ప్రకారం ఎక్కడుందో గమనించాడు. "రామాచారిగారూ, మీరు ఎల్లుండి కలవండి" అని పంపాడు.

మూడోనాడు రామాచారి పట్వారీగార్ని ఒంటరిగా కలిశాడు. 'అదీ అక్క చేతి బంగారు గాజుల్ని అమ్ముకుని మరీ కలిశాడు.

మూడు మాసాలు గడచినయి.

శ్రీనివాసాచారి చెలకపై అధికారం శ్రీనివాసాచారికే దక్కింది.

అయితే-అ ందులో పదెకరాల ముక్క మురళీధరరావుగారి సెకండ్ ఫ్యామిలీ అయిన కనకం పేరకెళ్ళింది.

వచ్చిన చెలకను వుంచుకొని పేచీలు పడడం ఇష్టం లేక బేరం పెట్టారు ఆచారిగారు. దాన్ని కూడా మురళీధరరావుగారే ముందుకొచ్చి కొనేసారు.

రిజిస్టర్ చేయించుకొని పూర్తి పైకం ఒకే సారి ఇచ్చేశాడు కూడా.

అయితే—

ఈ చెలక పట్వారీగారి చెలక కావడమే ఆలస్యం-హరిజనులు ఇళ్ళు కావాలని, పట్టాలిప్పించవల్సిందని కలెక్టరుగార్ని కలసి చెప్పకున్నారు.

కలెక్టరుగారూ, సోషియల్ వెల్ఫేరు వారూ వప్పకున్నారు.

అయిదు వందల రూపాయిలు ఎకరానికి రేటు శ్రీనివాసాచారిగార్కి వస్తే- ఎకరాకు అయిదు వేల రూపాయిలు ప్రభుత్వం ఇచ్చింది. చివరకు ఇళ్ళు కట్టించే బాధ్యత కూడా పట్వారీ పైన వుంచి విచారణకు సిద్ధమయ్యారు. మొదట ఈ బాధ్యత తలపై పెట్టుకొనడానికి వెనకాడాడు మురళీధరరావు. చివరకు వాళ్ళ మనుషుల కోసమై ఎంత కష్టాన్ని భరించడానికైనా సిద్ధపడ్డాడు. ఆ బాధ్యత మోయక తప్పలేదు. పాపం. ఎంత అర్థం చేసుకున్నా ఈ శ్రీనివాసాచారిగార్కి ఈ జరిగిందాంట్లోని తిరకాసేమిటో అర్థం కాలేదు.

మనసంతా భారమైంది.

ఏదో అన్యాయం మాత్రం జరిగిందని లీలగా అర్థమైంది.

అందుకేనేమో 'రామా నీ దయ' అనుకున్నాడు మనసా వాచా,

●




# KAMALA ENTERPRISES
## INDIAN GROCERY STORE
## (ROUTE 27)
## 251 FRENCH STREET NEW BRUNSWICK, N.J. 08901
## (201) 246-8262
### Y.S. MURTHY

- Full Line Of Indo-Pak And West Indies Groceries
- Gold (Bangles, Coins & Chains)
- Jewelry (Semi-Precious Stones, Crystal, etc.)
- Sarees
- Video Movies (Tamil Telegu,
- Malayalam & Hindi Movies For
- Rent From $1.00 A Day
- Fresh Vegetables Every Week Including Karive Paku

కరివే పాకు

**OUR PRICES CAN'T BE BEAT**

CHECK OUT OUR "SALE PRICES" ON SELECTED ITEMS EVERY WEEK.

- ASK FOR OUR MONTHLY PAYMENT PLAN AT NO INTEREST.

**OPEN SEVEN DAYS A WEEK**
**RAIN OR SHINE**
**STORE HOURS:**

MONDAY THRU FRIDAY
10 A.M. TO 8:30 P.M.
SATURDAY & SUNDAY
8:00 A.M. TO 8:30 P.M.
Conveniently Located

SPECIAL

FOR $30.00 purchase Small S.S. Tumbler
FOR $60.00 purchase large Stainless Steel Glass

CALL FOR DELIVERY INFORMATION.

# అమ్మ

పెనుగొండ లక్ష్మీనారాయణ

సుబ్బమ్మ చావు బ్రతుకుల్లో వుందన్నవార్త ఆనోటా ఆనోటా వూరంతా పాకిపోయింది. వయోభారంతో నడుం వంగి వొంట్లో ఓపికలేకున్నా పేడ పలికతో పశువుల మంద వెంటబడి పేడ పోగేసుకునే సుబ్బమ్మంటే ఎవరికీ లెక్కలేదు. అయితే మెట్టినింట అడుగుపెట్టినప్పటి నుండి ఆవిడ పడ్డ కష్టము ఎరిగున్న కొద్దిమంది పాపం అనుకున్నారు. ఊళ్ళోవున్న నాలుగైదు కుటుంబాల బంధువర్గం, లోకం ఏమనుకుంటుందోనన్న భయంతో మాత్రం తులసినీళ్ళు గొంతులో పోయటానికి సిద్ధపడ్డారు.

సుబ్బమ్మ వొక్కగానొక్క కొడుకు హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. అతనికి టెలిగ్రావ్ఁ ఇచ్చారు. పదేళ్ళుగా తల్లి ముఖమే చూడటానికి రానివాడు యిప్పుడు మాత్రం వస్తాడా అన్న అనుమానం కొందరు వ్యక్తం చేశారు.

'ఎందుకు రాడేం? ఇవాళ వాడు అంతటి వాడయ్యాడంటే అది సుబ్బమ్మవల్లనే కాదూ!' అన్నారెవరో!

ఆ మాటలకెవరూ అభ్యంతరం చెప్పలేకపోయారు. కొడుకు పొత్తిళ్ళలో వున్నప్పుడే భర్త అర్ధాంతరంగా చనిపోతే, కూలీనాలీకెళ్తూ రెక్కలు ముక్కలు చేసుకుని కొడుకుని పెద్ద చదువులు చదివించింది. కొడుక్కి మంచి ఉద్యోగం రావంటలోటే ఓ యింటివాడిని చేసింది.

తల్లి వొంటరిగా ఊళ్ళోవుండి ఇంకా కూలి పనుల కెళ్ళటం కొడుక్కి యిష్టంలేకపోయింది. తనతోపాటే వచ్చివుండమన్నాడు. తండ్రి శరీరం బొగ్గయిన మట్టిలోనే తన కట్టె కలిసిపోవాలన్న కోరికతో ఊరు వదిలి రానంది. నెలకింతని పంపుతాను కూలిపనులు మానమన్నాడు. పంపిన డబ్బుని తిప్పికొట్టేసింది. అడపాదడపా వచ్చిపోవటం మినహా తల్లి నిర్ణయాన్ని ఏ మాత్రం మార్చలేకపోయాడు.

సుబ్బమ్మ మెల్లగా కళ్ళువిప్పి చుట్టూ మూగిన వాళ్ళని తేరిపార చూసింది. కొడుకుకోసమే వెతుక్కుంటుందనుకున్నారు. ఏ డిగ్రీలు లేని ఓ డాక్టరుకాని డాక్టరు యింజక్షన్లు పొడుస్తున్నాడు. ఇంకా మంచి వైద్యం జరగాలంటే పట్టణం తీసుకెళ్ళాలి. లేదా అక్కడ నుండి పెద్ద డాక్టరుని తీసుకురావాలి. రెండూ సాధ్యంకాని పనులని ఎవరూ పట్టించుకోలేదు.

"నీ కొడుకు యింకా రాలేదు సుబ్బమ్మా, కబురు పంపాం. వచ్చేస్తుండాలి!" అన్నారెవరో!

సుబ్బమ్మ కష్టంమీద పెదవులు విప్పింది. "ప్ర... సి...డెం...టును... పి...ల...వం...డి..." అన్నది.

అంతా ఆశ్చర్యపోయారు. సుబ్బమ్మకు ప్రెసిడెంటుతో ఏం పనివుందో అర్థంకాలేదు. కూడబెట్టిన సొమ్ము కొడుక్కిమ్మని అప్పగిస్తుంది కాబోలు!

ప్రెసిడెంట్ వచ్చాడు. "సుబ్బమ్మా! ఏంకావాలి!" అడిగాడు.

జనం పుత్కంఠతో చూస్తున్నారు. సుబ్బమ్మ బొడ్డు తడిమింది. తాళంచెవులు తీసి ఆయన చేతిలో పెట్టింది. "దా...చిన డ...బ్బులన్నీ... తీసుకోండి. ఆసుపత్రి కట్టించండి" అతి కష్టంమీద వెలువడ్డాయి మాటలు. మళ్ళీ మగతలోకి జారింది.

జనంనోట మాటలేదు. నలభయ్యేళ్ళనాటి సంగతి అందరి మనస్సుల్లోనూ మెదిలింది. సుబ్బమ్మ భర్త ఏ విధంగా చనిపోయిందీ గుర్తొచ్చింది. పొలం నుండి తిరిగొస్తూనే కుప్పలా కూలిపోయాడు. నోటివెంట నురుగు వస్తూంటే పాము కరిచిందనుకున్నారు. ఊళ్ళో హాస్పిటలే కాదు, మంచి డాక్టరయినా లేడు. వెంటనే బండికట్టి పట్నంవైపుకు పరిగెత్తిచ్చారు. మధ్యదారిలోనే అతను చనిపోవటంతో బండి వెనుతిరిగి వొచ్చింది. సుబ్బమ్మ పసుపు కుంకుమలు రాలిపోయాయి.

అరవయ్యేళ్ళు పైబడేటప్పటికి సుబ్బమ్మకి కూలి పనులు చేసే సత్తువ లేకపోయింది.

ఉదయం పశువులమందలని పొలాలకు తోలే వేళకు పలికతో సిద్ధమయ్యేది. ఆ మందలవెంటబడి పేడకళ్ళు పోగుజేసేది. వడ్లపొట్టు తెచ్చి పేడతొక్కి పిడకలు చేసేది.

ఎండిన పిడకలను వరిదకింత ధర చొప్పున దారి గుంటల్లోకి, కార్ఖానాలకు అమ్మేది. అప్పటినుండి పిడకల సుబ్బమ్మగా అందరికీ లోకువైంది.

పశువుల కాపర్లతో సహా అంతా ఎగతాళి పట్టించే వాళ్ళు. పిల్లలు వెంటబడి, యిసుకజల్లి గోలగోల చేసే వాళ్ళు. పెద్దవాళ్ళకు అది వినోదంగా వుండేదికాని మందలించేవారు కాదు.

ఈ ముసలిముండకు డబ్బుమీద యింతయావ ఏమిటని చాటున కొందరంటే, మరికొందరు ముఖం మీదనే అనేవారు. సుబ్బమ్మ ఆ మాటలనేమీ పట్టించుకునేది కాదు.

ఈ విధంగా తల్లి నలుగురిలోనూ నవ్వులపాలవటం కొడుకు సహించలేకపోయాడు. తల్లిమీద మండిపడ్డాడు. మూటాముల్లె సర్దుకుని తనతో బయల్దేరమన్నాడు. కొడుకు మాట వినలేదు.

"నా మాట విననంత కాలం నేను నీ కొడుకునే కాదు. నీ ముఖం చూడను" అంటూ కళ్ళనీళ్ళ పర్యంతమై వెళ్ళిపోయాడు. ఆ వెళ్ళటమెళ్ళటం పదేళ్ళు వుతున్నా తొంగిచూడలేదు.

కొడుకువెళ్ళిన కొద్ది రోజులకే, తన భర్తకి పిత్రార్జితంగా వచ్చిన ఎకరం పొలం అమ్మి ఆ డబ్బు కొడుక్కి పంపేసింది.

(ముగింపు 27వ పేజీలో)

IATA

With Best Compliments From

"For a fare deal ........" dial

"మీ ప్రయాణ సౌకర్యాలకు, వసతులకు మమ్మల్ని సంప్రదించండి. మీ రక్షణే మా కర్తవ్యం"..................

SKYLINE INTERNATIONAL TRAVEL CORP.
307 East 44th. Street Suite 514
New York, N.Y. 10017

All domestic and International Travel.
Prompt and Excellent Service.
Competative Air Travel Fares.

For more information please call:
Mr.VIVIAN or
Mr.CHALAPATHI N.RAO
Chairman

Tel : 212-573-9016
212-370-9392
Telex : (ITT) 4941370
(answer back) SKYLINE

# పాలపొంగు -2

## - సాత్‌హాత్స్

'ఏయ్! విన్నీ! లే!'

'వూ! ఏమిటండీ!'

'లెమ్మంటూంటే! విన్నీ! ముద్దూ! లే!'

'ఏమిటండీ! ఈ అర్ధరాత్రి...'

'అబ్బో! ఏవీ ఎరగని వంగనావిలా! లే!'

'అబ్బబ్బ! ఏమిటో చెప్పకుండా అలా గావుకేకలు వేస్తారేవిటి?'

'ఏవిటి? నావి గావుకేకలా! ఈ నా నుడి చెంపమీద బలంగా బాది, రక్కి......ఏమీ తెలియని దానిలా నిద్దరోతున్నావా?'

'నేనేమిటండీ! కొట్టడ మేమిటండీ!'

'మన మిద్దరమే కదా ఈ గదిలో ఉంట'

'అవునండీ మన మిద్దరమే వున్నాం!'

'ఇలా ఆ దీపకాంతిలో చూడు! నా చెంప నుంచి రక్తం ఎలా వస్తోందో! నా ప్రేమకు తగ్గ శిక్ష వేశావే రాక్షసీ!'

'అదేంటండీ! మిమ్మల్ని కొట్టవలసిన అవసరం ఏముందండీ నాకు!'

'నీ గురించి కదే నా తల్లిదండ్రుల్ని కాదని ఇలా లేచి వచ్చేశా! ఆస్తి పాస్తుల్ని తెగ తెంపుకొని వచ్చేశా!'

'నేను మాత్రం అలా రాలేదా! మిలొక్కరేనా!'

'నాలో మెతక కనిపెట్టి నేనేం చేసినా భరించక ఛస్తాడా అని కదా నన్ను ఇలా కొట్టావ్!'

'ఛఛ! ప్రేమించిన భర్తని కొట్టేంత మూర్ఖు రాల్ని కాదండి! నామాట నమ్మండి!'

'ఛస్తే నమ్మను! నిన్ను నేను నమ్మను నమ్మలేను! ఇలా ఎంతమందితో ప్రేమ వ్యవహారం సాగించావో! పో! వూ ముందు ఆ తలుపు తీసికొని బయటకు పావు!'

'అర్ధరాత్రండీ! అవతల హోరున వర్షం! కటిక చీకటి! నేనేం పాపం చేయలేదు! నమ్మండి! నా మాట నమ్మండి!'

'నమ్మేకదే ఇంతపీకమీదకి తెచ్చుకున్నా! నిన్ను బయటకు గెంటేస్తే తప్ప నిజం చెప్పవు! నన్ను చచ్చేలా కొట్టి దొంగ నిద్ర పోతున్నావా ఏమీ తెలియనిదానిలా! నా ప్రేమకు తగ్గ గుణపాఠం నేర్పావు! లే!'

విసురుగా రంగనాథం ఒక చేత్తో తన ప్రేయసి చేతిని తీసుకుని మరోచేత్తో గది గడియతీసి బయటకు నెట్టబోయే సమయంలో ఒక పిల్లి పిల్లి 'మ్యావు' అంటూ మంచం కిందనుంచి బయటకు వచ్చి చీకట్లోకి దూసుకు పోయింది.

●

స్వాతంత్ర్యము
నా జన్మ హక్కు
- బాలగంగాధర తిలక్

## నిర్వచనాలు

ఇల్లలగ్గానే
పండగ కాదు -
పనుంటాంవ్.
అలాగే
ఎలక్షన్ పెట్టగానే
ప్రజాస్వామ్యం రాదు
కమ్యూనిజం
కాదు
మార్క్సిజం
డెమాక్రసీ
కాదు
ప్రజాతంత్రం
ఎవడి చేతుల్లో
సృష్టించిన సొత్తు
వాడిది కావంత కాలం
- దోపిడీ పేరే ధర్మం
- దొంగతనమే భూమి
హక్కు
- బానిసత్వమే శాంతి
- నిజం పలకడమే
బూతు.

సీయుస్సీ మురళి
- Mineola NY

"ఏవండీ కామాక్షమ్మగారూ! ఈ కుటుంబ సమస్యలతో వేగటం నావల్ల కాదుగానీ ఓ గుక్కెడు విషంఇచ్చి పుణ్యం కట్టుకోండి. మీ మేలు ఈ జన్మలో మరువలేను" అంది మీనాక్షమ్మ కామాక్షమ్మతో.

"ఓ అలాగే. దానికేం భాగ్యం. అలానే ఇస్తాను. ఇరుగు పొరుగు నున్నవాళ్ళం. ఆ మాత్రం ఒకళ్ళకొకళ్ళు సహాయం చేసుకోకపోతేఎట్లా?" అంది జాలిగా కామాక్షమ్మ.

## అమ్మ -126 వసంతాల తరువాత

అంతలో సుబ్బమ్మ కొడుకు కారేసుకుని వచ్చాడు. తల్లి పొదర్యాన్ని నలుగురూ అతనికి చెప్పారు. ఆమెని చేతుల్లోకి తీసుకుని మూగగా ఏడ్వసాగాడు. కొడుకు రాకను పదేపదే ఆమె చెవుల్లో వూదారు.

కళ్ళు విప్పింది. కొడుక్కి ఏదో చెప్పాలనుకుంది కానీ వెంటనే గొంతు పెగల్లేదు.

"ఆ...ను...వ...త్రి... 'డబ్బు...' అస్పష్టంగా వెలువడ్డాయి మాటలు.

"అలాగేనమ్మా! నీ కోరిక తప్పక తీరుతుంది." అన్నాడు కొడుకు.

కాసేపటికి ఆమె ప్రాణాలు పోయాయి. ఈ వార్త క్షణాలమీద ఊరంతా తెలిసిపోయింది.

ఆమెనింతకాలం అర్థం చేసుకోలేకపోయినందుకు కన్న కొడుకేకాదు, ఊరు ఊరంతా ఏడ్చింది.


# CORAL & JADE NOVELTY

## 80-35, 159TH ST., JAMAICA N.Y. 11432

## 22KT JEWELRY FROM MADRAS, DELHI & LONDON

BANGLES: GOLD, PEARLS, MEENA
EAR RINGS, PENDANTS RING SET
ALSO SETS IN PRECIOUS STONES
MANGALSUTRAS, VARIETY OF
JHUMKA EAR RINGS AND
**WEDDING SETS**

PRESENT PRICES FROM $ 15.70 TO $ 19.50 PER GM.

OM PENDANTS WITH LAXMI, DURGA
GANESH, HANUMAN, SAI BABA ETC.
BABY RINGS & CHAINS, GENT'S RINGS
ALL PURPOSE CHAINS, AND MANY
MORE TO CHOOSE FROM

**24 KT BANGLES & CHAINS**

ALL READY TO WEAR JEWELRY

## FASHION JEWELREY SETS (G.P)

WITH RICE SHAPE PEARLS, COLORED CUBIC ZIRCONIA, CRYSTAL SETS
SETS WITH SEMI PRECIOUS STONES & MANY NECKLACE DESIGNS
OVER 100 DIFFERENT KIND OF EAR RINGS TO CHOOSE FROM

OPEN 7 DAYS BY APPOINTMENT ONLY

SHANTA BHAT (718) 591 5154

APPROX. 3 MILES FROM HINDU TEMPLE, FLUSHING.

MAIL ORDERS ACCEPTED.

# నయాగరా

- శ్రీ వేణుగోపాల్ ఈశ్వర
Metaire, Louisiana

నయాగరా జలపాతం చూచిన తర్వాత మనసు పలికిన గేయం

నయాగరా జలపాతం నయనానందకరం
ఎన్నెన్నో వింతలకిది వింతైన వింత కదా!
సిగ్గు విడిచి మీదపడే విచ్చలవిడి మగువలా
నవనాగరిక మైకంలో నటియించే నవ్యకన్యలా ॥న॥

తల్లి ఒడిని చేరాలని తల్లడిల్లిన బిడ్డ గతిని
పరుగు పరుగు నురుకుతూ పరవళ్ళు త్రొక్కుతోంది
తరతరాల అన్యాయం ఎదిరించిన జన సముద్రంలా
అజాతశత్రువు అలిగిననాడు ఏకమైన సముద్ర సప్తకంలా ॥న॥

తుళ్ళిపడే జలకణాలు సవరించెను సరసరాలు
రాళ్ళపైన పడిన యప్పుడు పలుకు సప్తస్వరాలు
సప్తవర్ణ మాతృకమే ఇంద్రధనుసు సొగసు చూడ
పులకరింత కలిగించెను ॥న॥
శివుని జటాజూటంలో చిక్కుకొనక ఇలకు దిగివచ్చెనో
భగీరథుని ప్రార్థన విని మనుజ జాతి జీవనమ్ము
పావనంబు చేయ మదిని వింత కోర్కె కలిగెనేమో
దివినుండి భువి దిగిన ఉత్తుంగ తరంగ గంగ ॥న॥

## ఫ్రిజ్

ఆనందరావు ఈ మధ్యనే ముచ్చటపడి ఫ్రిజ్ కొనుక్కున్నాడు. అతడు పొత్తిగా మాంసాహారిగాని. ఆల్కాహాలికుడుగాని కాకపోవడం చేత అందులో ఏవుంచాలో తెలీక. కంటికి కనిపించిన తోటకూర కట్టలని. పాల ప్యాకెట్లని పెట్టి బావురుమంటున్న ఫ్రిజ్ నోరుని మూయిస్తున్నాడు.

రెండు వీధుల కవతలగా అందుబాటులో వుంటున్న అతడి బావగారు బాబూరావు గారు (తెలివితేటల్లో బృహస్పతికి బాబు లాటి వాడు) ఫ్రిజ్ కొన్నాడని తెలిసి. చూడటానికని వచ్చి. పరిస్థితినాకళింపు చేసుకుని. మహత్తరమైన సాయంకాలపు భోజన పథకాన్నాలోచించేడు.

ఆ మర్నాడే పదరు బాబూరావు పెద్ద మార్కెట్టుకెళ్ళి వారం పదిరోజులకి సరిపడ కూరలు తెచ్చి. అవి పాడై పోకుండా బావమరిది ఫ్రిజ్‌లో భద్రపరిచాడు. అక్కడ నించి ప్రతి సాయంత్రం ఫ్రిజ్‌లో నుంచి కూరలని "డ్రా" చెయ్యటానికని భార్యా సమేతంగా వారింటికెళ్ళటం. కబుర్లు చెబుతూనే ఆ కూరని భార్యచేత అక్కడే తరగ మూతలో వదేయించడం. అటు పిమ్మట వండిన కూర అసహ్యంగా ఏం తీసుకుపోతామన్చెప్పి అక్కడే ఎంగిలి పడిపోవటం

కొద్దిరోజుల అనంతరం. ఆనందరావు ముచ్చటపడి కొనుక్కున్న ఫ్రిజ్‌ని ప్రక్క వీధిలో వుంటున్న తన బావమరిది అయినటువంటి కేశవమూర్తికి వాయిదా పద్ధతిలో ఇచ్చేసి. తనూ వారంరోజులకి సరిపడ కూరలని ఒక్కసారే కొనటం ప్రారంభించేడట!

—శంకరమంచి పార్థసారథి

మీ కంతగా కావాలంటే ఆ తిప్పులాడి వివరాలు ఇంటికెళ్లాక తీరిగ్గా నేచెప్తాను. ముందు దారి చూసుకు నడవండి!




FOR INFORMATION & ADVICE ON
1. INDIVIDUAL LOW COST LIFE, HEALTH AND DISABILITY INCOME INSURANCE
2. PROFESSIONAL/GROUP INSURANCE PLANS
3. SETTING UP TAX-SHELTERS AND RETIREMENT INCOME ACCOUNTS (IRA, ANNUITY, ENDOWMENT)

PLEASE CONTACT:
MR. THOGA VISWAM, M.S.(ENGG.)
EQUITABLE LIFE ASSURANCE SOCIETY OF THE UNITED STATES.
OFFICE: (201) 549-7575
HOME: (201) 499-9825
HIS INTEREST IS IN YOU AND YOUR WELFARE

VRD SYSTEMS
CONSULTANTS

SPECIALIZES IN

IMS
CICS
IDMS

13 AGATHA DRIVE
EDISON
NEW JERSEY 08817
(201) 287-2189

# చిలక - జాంపండు

వెంకటమ్మ ఇంకా చీకటి వుండగానే లేచింది. నాలుగున్నర కూడా అవలేదు. మసీదులో ముల్లా 'అల్లాహో అక్బర్' అంటూ ఎలుగెత్తి ప్రార్థిస్తున్నాడు. వెంకటమ్మ మనస్సు చాలా ఆహ్లాదంగా వుంది. నాలుగు ఎండు కొబ్బరి దొక్కలు. రెండు వరుగుడు పుల్లలు తెచ్చి నీళ్ళకి పొయ్యి అంటించింది. రాగి బిందె. నిండుకూ నీళ్ళు తోడుకుని తెచ్చి పొయ్యి మీద పెట్టింది. నిమ్మకాయంత వెన్న పూస తీసుకుని మొఖానికి, చేతులకి రాసుకుంది. చాయ పసుపు, పెసరపిండి, కొంచెం మంచి గంధం పొడరు కలిపి, పలచగా ముఖానికి పులుగు పెట్టింది. నీళ్ళు కాగాయి. కుంకుడు రసంలో ఎండిన మందార ఆకుల పొడి కలుపుకుని తలకాయ రుద్దుకుంది. ఆమెది ఒత్తయిన జుట్టు. కాని భుజాలని దాటదు, కురచగా వుంటుంది. వెంకటమ్మ తండ్రి తెలుగు మాస్టారుగా పనిచేసేవారు. వెంకటమ్మకి చిన్నప్పట్నుంచి తెలుగు ప్రబంధాలన్నీ కంఠోపాఠంగా చదివించి. అందులో నాయికల సౌందర్యపోషణ గురించిన వర్ణనలన్నీ ఆమెకి మనస్సులో నాటుకున్నాయి. సోమేశం పచ్చగా. పొడుగ్గా వుంటాడు. నొక్కు నొక్కుల క్రాపింగ్. మధ్య పాపిడి తీస్తాడు. నలభయి ఎకరాల భూకామందు. డబ్బు, స్వంత దాబాయిల్లు వున్నాయి. నాయకుడి లక్షణాలు చాలా వున్నాయి. వెంకటమ్మ అతనికి స్వయంగా మేనమామ కూతురు అవటంనించి అదీకాక అతని తల్లి వెంకటమ్మ తల్లికి అవసాన దశలో మాట ఇవ్వటంనించి అతనికి వెంకటమ్మ భార్యకాక తప్పలేదు. పెళ్ళయి పదిహేనేళ్ళు అయినా వెంకటమ్మ తల్లికాలేదు. ఆ కారణంచేత అత్తగారు అసమానూ తిడుతూ వుంటుంది. వెంకటమ్మకి ఉడుకుమోత్తనం ఎక్కువ. అందులో తిట్టేది కావాలని కోడల్ని చేసుకున్న మేనత్త అవటం!

"నన్నేం చేయమంటావు! నీ కొడుకు ఒక్క రోజన్నా నాతో సరిగ్గా మాట్లాడడు కదా! ఇదేమన్నా భారత కాలమా ఏ సూర్యుడో చంద్రుడో ప్రార్థించితే బుడుగు బుడుగు పిల్లలు పుట్టేయడానికి! నీ కొడుక్కి బుద్ధి చెప్పుకోలేవు! నన్నంటావు!" అంటూ ఎదురుదాడి చేస్తుంది. చక్కగా తీరిగ్గా సౌందర్య పోషణ చేయటంతో ఇరవయి ఎనిమిదేళ్ళ వెంకటమ్మ నిగనిగ లాడుతూ చిలక కొరకని జామపండులా వుంటుంది. ఎదురింట్లో కరణం గారి మేనల్లుడు కామేశం కలకత్తానించి వొచ్చేడు. అరముగ్గిన జామపండు మీద అతని కళ్ళు పడ్డాయి. నోరూరింది. కళ్ళు కలిపాడు. మాట కలిపాడు. అన్ని అచ్చటలూ ముచ్చటలూ తీరాయి. తృప్తిగా కలకత్తా వెళ్ళాడు. విలేజ్ బ్యూటీ అందించిన అమరసుఖం అతను మరవలేదు. "నీకేదయినా 'తేడాపాడా' వస్తే కార్డుతో కబురు పంపు! వచ్చి వాల్తాను. నిన్ను సుఖపెట్టడం నా బాధ్యత అనుకుంటాను....." అని హామీ ఇచ్చేడు. వెంకటమ్మ.... "గొడ్రాలు" బిరుదు ఇంక నాలుగు నెల్లో తప్పిపోతుంది. అత్తగారు ప్రేమ ఆత్మీయత ఒలకపోస్తూంది. ఇరుగు పొరుగు వేడి వేడి వంటకాలు తెచ్చి సూడిగాలు పెట్టున్నారు. సోమేశం ఆ రోజు రాత్రి ఇంట్లోనే పడుకున్నాడు. అతనికి ఇంట్లో పడుకుంటే నిద్రపట్టదు. మోటారుసైకిలెక్కి పట్నానికి వెళ్ళి రెండో ఆట సినిమా చూసి "మ" సేవించి, తనకు నచ్చిన "మ"తో "మమ" అనుకుని తెల్లవారి ఏ నాలుగింటికో ఇల్లుచేరి స్నానం చేసి, వేడివేడి ఫలహారాలు కాఫీ సేవించి తెల్లవారి ఎనిమిది దాకా ముసుగుతన్ని విశ్రాంతి తీసుకోవటం అలవాటు. ఆ రోజు రాత్రి ఆ అలవాటుకి స్వస్తిచెప్పాడు. భార్యని పట్టుకుని "ఇదెలా జరిగింది?" అని అడిగాడు కోపంగా.

"నన్ను నిలదీస్తారెందుకు. మీ అమ్మగారిని అడగండి" అంది బింకంగా.

అమ్మనీ అడిగాడు శాంతంగానే. ఆమె ముసి ముసిగా నవ్వింది.

"ఇన్నాళ్ళకి దానిని దేముడు కరుణించాడు. మన వంశం నిలబడింది. పిచ్చిపిచ్చి ఆలోచనలు పెట్టుకోకురా బుజ్జిగా" అంది ఆవిడ ఆనందంగా. నిండుగా తిరుగుతున్న భార్యని చూసినకొద్దీ చూడబుద్ధి పుడుతోంది సోమేశానికి. వెంకటమ్మకూ ఆహ్లాదంగానే వుంది.

"పచ్చని సంసారం పాడుచేసుకోవద్దు" అన్నాడు ఒకసారి కామేశం.

'ఇంత చల్లని నీడ ఎందుకు వదులుకుంటాను పిచ్చాకారంగా! నా భర్తకి వచ్చిన లోటు ఏముంది? సరిగ్గా చూడక కాని....' అనుకుంది వెంకటమ్మ. అత్తగారూ, భర్తా చూపుతున్న ఆదరణలో తలమునకలై పోతూంది వెంకటమ్మ! ఒక్కొక్కరి రోగానికి ఒక్కొక్క రకం మందు!

—బి.వి.ఎస్. అచ్యుతవల్లి

# చివురించే కాలం

అహెూ! ఉగాది! ఏది నీ ఆదేశం?
ఏం తెచ్చావు మా కోసం?
అరువులతో బరువులతో
మంచి నీటి కరువులతో
కటకట పడుతున్న వారి
కన్నీరు తుడవ వచ్చావా?
మున్నీట ముంచి పోతావా.
పన్నీరు చల్లి పోతావా
పంచాంగం పలికే పలుకే
పరమ వేదమా మాకు?

నీ దూతలా గగనంలో
ధూమ కేతు వొచ్చింది
అడుగు పెట్టగానె వేసవి
మా గుండెలు తట్టింది!

కాంతి ఎప్పుడు చివురిస్తుందో
సౌఖ్యం ఎప్పుడు రవళిస్తుందో
లోకానికి ఒక్కసారి
చెప్పరాదా పెదవి విప్పి!

మళ్ళీ నువ్వొచ్చే దాకా
కళ్ళల్లో ఆమని నిలిపే
కోయిల తీయని పాటకు
పట్టం కట్టగ లేవా?
వెన్నెల విలువగ రావా?

వంశీ రామరాజు

ఆంధ్రప్రభ సౌజన్యంతో


# You have a friend



## FOR YOUR EVERY BANKING NEED

## STATE BANK OF INDIA

NEW YORK BRANCH
460 PARK AVENUE
NEW YORK, NY 10022
PHONE: (212) 371-5600

FLUSHING BRANCH
42-08 MAIN STREET
FLUSHING, NY 11355
PHONE: (212) 445-3900

MEMBER F.D.I.C.

* OUR SPECIALITY – BANKING BY MAIL *

SERVICES OFFERED

INTERNATIONAL BANKING
DEPOSIT ACCOUNTS
LETTERS OF CREDIT
COLLECTIONS
FOREIGN EXCHANGE

CHECKING ACCOUNTS
– Regular
– Business
– Money Market Account

INVESTMENT ACCOUNTS
– Money Market Certificates
– Certificate of Deposit

LOANS
Lines of Credit for
– Individuals
– Business

OTHER SERVICES
– Remittances/fund transfers by drafts, mail transfers and wire transfers

## Word Puzzles

ANSWERS TO WORLD PUZZLE of JUNE 86

```
D P Q R S T U V W X Y Z A B C D E F G H I J K L M N O P Q R S T U
R A R T U V X Y X Z A B C D E F G H I J K L M N O P Q R S T U V W
S T S R V W Y Z Y A B C D E F G H I J K L M N O P Q R S T U V W X
T I K A S M J F C T J K L M G H V U K R M N O P Q R S T T U W X Y
U S L V R L I E B S I J K L E F I H L I N O P Q R S T U V W X Y Z
V W X A C A H D A R H I L O H G N M M S O P Q R S T U V W X Y Z A
W X Y N D K L M N O G H I J K J A Z N H P Q R S T U V W X Y Z A B
X D C A B S F G H I F G H I J I Y X O N Q R S T U V W X Y Z A B C
Y D E F G H Q R S T E F G H P W Y X P A R S T U V W X Y Z A B C D
Z I J K L M G H I J D E E P A V A L I A M T U V W X Y Z A B C D E
V W X Y Z A P Q R S C D E F R P K J J S N U V W X Y Z A B C D E F
I J K L M N I J K L B C D E A C A B K H O V W X Y Z Y Z A D E F G
J K L A B A R J U N A B C D M G C B P T P W X Y Z X Y Z A E F G H
K L M N C M S K V O B C D E E G H G Q A Q X Y Z Y Z X Y Z F G H I
L M N O D A T L W P C D E F S H A A R M R Y Z A B C D E F G H I J
M N O P E R U M X Q D E F G W I V U S I S V W X Y Z A B C H I J K
N O P Q F S V N Y R E F G H A J I H T J T U A B C D E F G I J K L
O P Q R G T W O Z S F G H I R K T H U V I N O T U V W X Y J K L M
P Q R S H S I V A R A T H R I L I J V W J K L M H I J K L K L M N
Q R S T I T A W X J B C D E J M N O W A K L M N O I J K L L M N O
R S T U J U B V Y K C D E F K L M N N B L M N O P Q R S T M N O P
S T U V K V C D A L D E F G L M N E X C M N O P Q R S T U N O P Q
T U V W L W D U V D E F G H M N Y Z Y D N O P Q R S T U V O P Q R
U V W X M X R S T U N G H I N A B C Z E O P Q R S T U V I P Q R S
V W X Y N A S T U V F A B J O P Q R A F P Q R S T U V H I Q R S T
R S T U V B T U V W X B P Q P Q R S B G Q R S T U V T U V R S T U
S T U A E F G. V W X V U Q R Q R S T C H R S T U V N U C Q A R U V
T U S B N O P W X Y W V R B R A H M A I S T U V A B V W X T U V W
U V W C K L M X Y Z X W S T S R I N D J T G S R B C W X Y U V W X
V W X D I F G Y Z B Y X T U T J J O E K U R A G C D X Y Z V W X Y
W X Y E T U V W X Y Z A B C N U N H S T U K T N D E Y Z A W X Y Z
X Y Z F E F W X Y Z A B C D G N N O P Q N L U H G F Z Z A X Y Z A
Y Z R G S T B C D E F G H A H A O H I A O M V I H E F G H Y Z Y Z
Z B C R W X H I J K L M D B I J K L S B P N W J K L S T U Z Y Z A
C C B H A G A V A D G I T A B C D H R I Q O X K L M N O P Q R S T
D D C I R M N O P Q R S T U C D I S T U V P Y L M N O P [illegible] R S T U
E E D J A B A B C D E F G H I V W X Y Z A Q Z M N O P Q R S T U V
F F E K P C M Y Z Y Z G H I A B B C D E F G A N O P Q R S T U V W
G G F L O D N S A R A S W A T I H I J K L M B O P Q R S T U V W X
H H G M N E O T B N B C D J K L N O P Q R S C P Q R S T U V W X Y
I I H N G F P U C D A B C D E F T U V W X Y D Q R S T U V W X Y Z
J J I O A G Q V D E F M N O P Q Z A B C D E E R S T U V W X Y Z A
K K J P L H R W E F G H I J K L F G H I J K F S T U V W X Y Z A B
```

In the above puzzle the following words are included. They can be horizontal, vertical or diagonal.

The Words: RAMA, SITA, KRISHNA, RADHA, BHANAM, UGADI, SANKRANTHI, PONGAL, PARVATHI, PARAMESWARI, KRISHNAASHTAMI, VINAYAKA CHAVITHI, DASARA, DEEPAVALI, ANJANEYA, PANDAVAS, KAURAVAS, HOLI, SIVARATHRI, GANGES, VENKATESWARA, ARJUNA, BHAGAVADGITA, RAVANA, RAMAYANAM, SARASWATHI, SHIVA, BRAHMA, VISHNU & LAKSHMANA.

The above search puzzle is contributed by Ms. ANUPAMA KATTOJU (17 yrs) Ramsey, NJ.

**YOUTH, PLEASE CONTRIBUTE ARTICLES**

If you don't like the weather at home, watch the TV weatherman and you'll discover a lot of places where it's worse.

••••••

If you must drink and drive, stick to the new non-alcoholic brands.

Maybe those potholes in the road are nature's way of reminding you to fasten your seat belt.

••••••

If they put prayer back in schools, maybe the kids can ask for help on the national deficit.

It's better to have your neighbors wonder why you didn't clear your driveway than find you lying in it because you did.

*Personal Slants*

 K.V.RAO

## ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS (from page no. 7)

1. A pyrrhic vitory is a victory that was won at a great cost/loss to the victor- making the victory worthless. Pyrrhos, King of Epirus won two battles but at a very great loss of lives; and hence the adage has come into existance.
2. Thailand (Siam)'s children have only sanskrit names, whatever be his or her religion. The name is from out of the lists maintained in major temples; and they can change their names later on. Similarly all Chineese, be of whatever faith, bear only chineese names !
3. The oldest newspaper in the world was"The Peking Sin Pao", printed on fine silk paper and was 'published' from Peking long long ago.
4. The Koala, a small bear like animal of Australia - actually it is the symbol of Australian Airlines, is the one animal that is definitely known not to drink water anytime in its life. As you know, Koala eats only Eucalyptus leaves and survives with the water content of leaves.
5. The biggest office space owned by Federal Govt in USA is the Pentagon in Washington DC area. Next one, is the 26 Federal Plaza which has, amongst other offices, the Immigration Dept of New York.
6. Ombudsman is a public official appointed by Head of the State or City, to investigate complaints of the citizens against Govt. agencies and Officials, who may be trespassing on the rights of individuals. Sweden was the first country to start this.
7. Alexander, the Great. His Empire was from Greece to India. As a warrior he was well known for his bravery, kindness and leadership. He died at a very young age of 32 years with sepsis (infection).
8. A West African fruit, known as Serendipity berry, light red in color and occuring in grape like clusters, are supposed to be the sweetest. Zaire (Belgian Congo) and Nigeria have a huge crop of these. Scientists have isolated the active ingredient and found it to be 1500 times sweeter than sucrose (cane sugar) !
9. The leaves of a wildly growing shrub in Paraguay (S. America) called Stevia rebaudiana, are considered the sweetest leaves.
10. 55 year old American Millionare, Richard Dick Bass presently is the oldest Mt Everest climber.
11. Did you guess it was USA ? You are wrong. Russia (USSR) was the first country which having poineered the space flights, got itself mapped from outer space as a part of their early experiments.
12. USA has conducted more than 108 atom bomb tests (both underground and above ground) so far, in various places, but primarily in Bikini Is. and some in Nevada deserts. The biggest blast is of 1000 megaton in Bikini Is in 1954. Bikini Is are a part of Marshall Is, and they are closer to Australia. People were relocated to another of Marshall Is 550 miles away - and so far the Bikini Is. are not habitalbe (even upto day) due to high radiation content of the soil.
13. The Piton Vermiculture Company of Voorschoten, Netherlands has developed the world's most ecologically efficient waste disposal method - about 16 million worms labour as fulltime workers day and night, live in the dirst and eat garbage and make nutritious manure fertiliser.
14. Atcama Desert in Chile - It has not rained in centuries !
15. A turvy is an odd-looking drawing that has one explaination when viewed ight side up and another when viewed upside down. Competetions are held in some communities to encourage this art.
16. A lipogram is literary composition in which one or more letters of the alphabet have been deliberately suppressed. The longest lipogram in English is a novel "Gadsby" by Ernest V Wright, which contains 50,000 words and not a single letter E !
17. The world's highest underground railway going up to 350 meters above sea level is at Saas Fee of Switzerland, in Central Europe.
18. Highest : Smith-9th St of Brooklyn; lowest : 191st and Broadway, Manhattan
19. You know this !- The Great pyramid of Cheops in Egypt.
20. California !

# COME SEE INDIA THROUGH OUR EYES.



India. Exotic. Mysterious. A land like no other.

White tigers. Pink cities. Sacred rivers. Enchanted days and nights.

The incredible variety of India is matched only by the incredible variety of Air-India tours.

Tours to match your desires and interests.

We have a lot more tours than anyone else because, obviously, no one knows India like we do.

Ask your travel agent or fill in this coupon.

We'll be seeing you.

**AIR-INDIA**
400 Park Avenue, New York, NY 10022
Tell me all about your India tours.

Name ______

Address ______

City, State, Zip ______

Phone ______

My travel agent is ______

**The Festival of India is coming to the USA in 1985-1986**

एअर इंडिया **AIR-INDIA**

TOLL-FREE RESERVATIONS
Continental U.S. 800-223-7776; N.Y. City 212-751-6200